# సింగరేణీయుల సమాచారం

ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం... ఇదే సింగరేణి స్ఫూర్తి

బులెటిన్ - 3

## నిర్విరామ అన్వేషణ ...



## ... నిరంతరాయ ఉత్పత్తి కోసం



3



13



17

చైర్మన్ లేఖ

# మన లక్ష్యం, సంస్థ లక్ష్యం ఒకటే - దేశావసరాలకు తగిన బొగ్గు ఉత్పత్తి చేయడం



ప్రియమైన సింగరేణీయులందరికీ నమస్కారం,

123 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రకలిగిన సింగరేణి సంస్థలోనికి సారధ్య బాధ్యతలు వహించే ఒక కుటుంబ సభ్యునిగా చేరినందుకు నాకెంతో ఆనందంగానూ, గర్వంగానూ ఉంది. చక్కని సంస్కృతీ సాంప్రదాయాలు గల మన కుటుంబం ఇక ముందుకూడా వీటిని కొనసాగిస్తూ, అదే రీతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరుకుంటున్నాను.

మన లక్ష్యం, మన కంపెనీ లక్ష్యం ఒకటే - దేశావసరాలకు మనవంతుగా, మనకు నిర్ధేశించిన లక్ష్యాల మేర బొగ్గును ఉత్పత్తి చేయడం. ఈ సమిష్టి లక్ష్యాలను సాధనకు సమిష్టి కృషి అవసరం. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నెలలో ఉత్పత్తిలో కొంత వెనుకబడినప్పటికీ మిగిలిన నెలలో బాగా కృషిచేసి 2012-13 నాటికి నిర్ధేశించిన 54 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాల్సిన బాధ్యత మనపై ఉంది.

ఈ సంవత్సరం తొలి 5 నెలల కాలంలోనే 6 ప్రాణాంతక ప్రమాదాలు జరిగి ఏడుగురు చనిపోవడం బాధాకరం. వీటిలో 5 ఉపరితలంలో జరుగడం ఎంతగానో ఆందోళన కలిగిస్తుంది. మానవతప్పిదాలు, నిర్లక్ష్యం వలన ప్రమాదాలు జరగడానికి ఇక తావు ఇవ్వనేవద్దు. మనిషి జీవితం ఎంతో విలువైనదీ, వెలకట్టలేనిది. కనుక రక్షణను మన పనిలో, జీవనశైలిలో అంతర్భాగం చేయాలని కోరుతున్నాను.

రానున్న కాలంలో ఎదురయ్యే అన్నిరకాల సవాళ్ళను ఎదుర్కొంటూ, సంస్థను ఎప్పటివలెనే అగ్రస్థానంలో నిలబెట్టడానికి అందరూ తమవంతు కృషి చేయాలని కోరుతున్నాను.

జై సింగరేణి !
జై జై సింగరేణి !!

శ్రీ సుతీర్థ భట్టాచార్య ఐ.ఎ.ఎస్.
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

## మన కొత్త చైర్మన్ అండ్ ఎం.డి. శ్రీ సుతీర్థ భట్టాచార్య

ఇప్పటి వరకు సింగరేణి చైర్మన్ అండ్ ఎం.డి గా పని చేసిన శ్రీ ఎస్. నర్సింగ్‌రావు కోలిండియాకు చైర్మన్‌గా ఎంపికైన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారి శ్రీ సుతీర్థ భట్టాచార్యను మనసంస్థకు చైర్మన్ అండ్ ఎం.డి.గా నియమించింది. శ్రీ సుతీర్థ భట్టాచార్య 10-05-2012 తేదీన అధికార బాధ్యతలను స్వీకరించారు. ఆయన 1985 బ్యాచ్‌కు చెందిన ఐ.ఎ.ఎస్. అధికారి. ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నమెంట్ (ఎనర్జీ డిపార్ట్‌మెంట్)గా పనిచేస్తున్న కాలంలో ఆయన మన సింగరేణి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో ఒకరిగా ఉండి మన సంస్థ కార్యక్రమాలపై పూర్తి అవగాహన కలిగివున్నారు. మన సి అండ్ యం.డి గా నియుక్తులు అవడానికి ముందు ఆయన ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నమెంట్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ & ఇన్‌వెస్ట్‌మెంట్ డిపార్ట్‌మెంట్)గా పనిచేస్తున్నారు.



కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలో జరిగిన సమీక్షాసమావేశంలో ప్రసంగిస్తున్న మన చైర్మన్

# సింగరేణీయుల సమాచారం

## లోపలి పేజీల్లో .....


| | |
|---|---|
| **సింగరేణి పథం** | **2** |
| సింగరేణి వర్తమాన, భవిష్యత్ ప్రగతిపై డైరెక్టర్ల అభిప్రాయాలు | |
| **అన్వేషణ..అన్వేషణ - స్పెషల్ స్టోరీ** | **3-4** |
| మన ఎక్స్‌ప్లోరేషన్ శాఖ చేస్తున్న విశిష్ట సేవలపై ప్రత్యేకవార్త | |
| **ప్రగతి పథం** | **5** |
| మన సంస్థ గత పంచవర్ష ప్రణాళికలో సాధించిన ప్రగతి 2011-12 ఆర్థిక సంవత్సరం హైలెట్స్, అత్యుత్తమ గనులు విభాగాలు. | |
| **కళా, సేవారంగం** | **6** |
| రామగుండం-1లో జరిగిన లిటిల్ & యంగ్ చాంప్స్ పోటీలు, శ్రీరాంపూర్ జియం కార్యాలయ వితరణ, భూపాలపల్లి గ్రామాలలో ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా, రామగుండం-1 లో మహిళలకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ | |
| **సింగరేణి వాణి ఇంటర్వ్యూ** | **7-8** |
| మన సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, కార్యక్రమాలపై డైరెక్టర్ ప్రాజెక్ట్స్& ప్లానింగ్ శ్రీ బి. రమేష్‌కుమార్‌తో ప్రత్యేక ఇంటర్వ్యూ | |
| **సమీప గ్రామాల సేవలో** | **9** |
| తెలంగాణా ప్రాంత ఆర్మీరిక్రూట్‌మెంట్‌కు సింగరేణి చేయూత, మందమర్రి పేద గిరిజనులకు దుప్పట్ల పంపిణి, పెద్దంపేట (రామగుండం-3) విద్యార్థినులకు స్కాలర్ షిప్‌లు | |
| **సింగరేణి దినోత్సవం -చిత్రమాలిక** | **10** |
| **మహిళా చైతన్యం** | **11** |
| హైదరాబాద్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌లో సింగరేణి సేవా సమితి స్టాల్, రామగుండం-3లో టైలరింగ్ కేంద్రం ప్రారంభం, రామగుండంలో సంస్థ సాయంతో వృద్ధాశ్రమం ప్రారంభం. | |
| **రిపబ్లిక్‌డే -చిత్రమాలిక** | **12** |
| **పటిష్టంగా సింగరేణి సెక్యూరిటీ శాఖ -స్పెషల్ స్టోరీ** | **13** |
| ఇన్ సర్వీస్ అభ్యర్థులతో సెక్యూరిటీ శాఖను పరిపుష్టంచేసి వివిధ శిక్షణల ద్వారా సెక్యూరిటీ గార్డులను నిష్ణాతులను చేస్తున్న విషయంపై ప్రత్యేక వార్త | |
| **మీ ఆరోగ్యం పదిలం** | **14** |
| మీ బి.ఎం.ఐ. ఎంత? మోకాళ్ళనొప్పులకు ఎటువంటి వ్యాయామం చేయాలి? | |
| **ప్రతి ఏరియాలో స్విమ్మింగ్ పూల్స్ -స్పెషల్ స్టోరీ** | **17** |
| సింగరేణి వ్యాప్తంగా ఉద్యోగులు వారిపిల్లల కోసం నిర్మించిన స్విమ్మింగ్ పూల్స్ పై ప్రత్యేక వార్త | |
| **అంతర్జాతీయ మహిళా దినోత్సవం - చిత్రమాలిక** | **18** |
| **లేఖలు-15, కవితలు, పాటలు-16, భూభ్రమణం-19** | |
| **పాత జ్ఞాపకాలు** | **20** |


## ఏం మిగులుతుంది ?

జీవితంలో వివిధ దశలు దాటాక మనిషి సాధారణంగా ఒక ప్రశ్న వేసుకుంటుంటాడు. నేను ఏమి సాధించాను? అని! ఆ ప్రశ్నకు వివిధ రకాల మనుషులకు విబిన్న సమాధానాలు వస్తాయి. బాగా డబ్బు సంపాదించాను అని ఒకరికి సమాధామొస్తే, మరొకరికి డబ్బు సంపాదించలేదు కానీ, మంచితనం సంపాదించాను అని సమాధానమొస్తుంది. మరి కొందరికి డబ్బు, మంచితనం అని సమాధానం రావొచ్చు.

డబ్బు లేదా ఆస్తి అనేది మనతో దాచుకొనేది. మనం అనుకొనే వారికే చెందేది. మంచితనం అనేది అందరికీ పంచేది. మంచితనం అంటే మనం ఇతరులపట్ల ప్రవర్తించే తీరు. మనం - మన వస్తువులు, పనిముట్లు, పరిసరాల పట్ల ప్రవర్తించే ఆత్మీయతా పూర్వక ప్రవర్తన.

మనుషులే కాదు కొన్ని సంస్థలూ, వ్యవస్థలు కూడా ఇటువంటి మంచితనాన్నే దీర్ఘకాలికంగా మనసావాచా కర్మణా ఆచరించి చూపి అందరికీ ఆరాధ్య వ్యవస్థలుగా నిలుస్తుంటాయి. మనుషులు చేసే మంచి పనులు సంస్థలు ఆచరించే మంచి పథకాలు ఈ కోవకు చెందినవే. ఇలా మంచిని పెంచే వారే సమాజానికి మార్గదర్శకులుగా గుర్తించబడతారు. ఇతరులకు స్ఫూర్తినిస్తారు.

ఇక డబ్బు, హోదా ఎంత బాగా ఉన్నా, తద్వారా లభించే మంచితనం చాలా అల్పమైనది, స్వల్ప కాలం మాత్రమే నిలిచేది! డబ్బుతో వచ్చే మంచితనం డబ్బుతోనేపోతుంది. మంచి మనసుతో సాధించే మంచితనం కలకాలం నిలుస్తుంది.

**అందుకే ఆలోచించాలి మనం.**

**ఇప్పటివరకు ఏం సాధించాం? ఏంసాధించాలి అని!**

(ఎస్. చంద్రశేఖర్)
ఎడిటర్-ఇన్-చీఫ్

**కవర్‌పేజి : డ్రిల్లింగ్ రిగ్**

**లోపలి కవర్ : చైర్మన్‌లేఖ**

**మూడవ కవర్ : రక్షణ వారోత్సవాలు**

**చివరి కవర్ : వార్త చిత్రాలు**


ఎడిటర్-ఇన్-చీఫ్ : ఎస్. చంద్రశేఖర్
జి.యం. (కో-ఆర్డినేషన్) & చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్
ఎడిటర్ : గణాశంకర్ పూజారి
కమ్యూనికేషన్ ఆఫీసర్
సబ్ ఎడిటర్ : డి.వి. సుబ్బారావు, పి.ఆర్.ఎ
ప్రచురణ : ప్రజా సంబంధాల శాఖ, హైదరాబాద్
Ph : 040-23300132, Cell: 9491140128

Printed & Published by : S. Chandra Sekhar GM Coordination on behalf of The Singareni Collieries Company Ltd., Singareni Bhavan, PB No.18, Red Hills, Hyderabad - 500 004 A.P.

## దశాబ్దకాలంగా ప్రతీఏటా ఉత్పత్తి లక్ష్యాలు సాధిస్తున్న సింగరేణీయులందరికి అభినందనలు



- శ్రీ జె.వి.దత్తాత్రేయులు, డైరెక్టర్ ఆపరేషన్స్

"2002-03 నుంచి ఈ ఆర్థిక సంవత్సరం 2011-12 వరకు గడచిన 10 సంవత్సరాల కాలంలో ప్రతీ ఏటా ఉత్పత్తి లక్ష్యాలు సాధిస్తున్న సింగరేణీయులందరికి యాజమాన్యం తరపున అభినందనలు తెలియజేస్తున్నాను. 2011-12 సం॥లో వర్షాలవల్ల, కొన్ని అనుకోని అవాంతరాల వల్ల ఉత్పత్తి ప్రక్రియకు కొంత విఘాతం వాటిల్లినప్పటికి ఉద్యోగులంతా సమిష్టి కృషితో కంపెనీ నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని దాటి 52.2 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించడం ఎంతో సంతోషకరం. ఈ ఏడాదితో ముగిసే 11వ పంచవర్ష ప్రణాళికలో మనసంస్థ 36 శాతం వృద్ధిరేటు ను నమోదు చేయడం మనందరికీ గర్వకారణం. ఇదే విధంగా దేశఅవసరాలకు నిర్ధేశించిన బొగ్గును అందిస్తూ మన సంస్థ మరింత అభివృద్ధితో ముందుకు సాగాలని ఆశిస్తున్నాను."

## మన టర్నోవర్ రూ॥ 9375 కోట్లు. కేంద్రరాష్ట్రాలకు టాక్స్‌ల రూపంలో చెల్లించింది రూ॥2465 కోట్లు



- శ్రీ ఎస్.వివేకానంద్, డైరెక్టర్ ఫైనాన్స్

"మన టర్నోవర్ రూ॥ 9375 కోట్లు. కేంద్రరాష్ట్రాలకు వివిధ టాక్స్‌లు, రాయల్టీల రూపంలో చెల్లించింది రూ॥2465 కోట్లు. దీనిలో రాష్ట్రానికి 1063 కోట్లు, కేంద్రానికి 1402 కోట్లు చెల్లించాం. మన బొగ్గు ఉత్పత్తి వ్యయం సగటున టన్నుకు రూ॥ 1570లు కాగా అమ్మకం ధర 1676. మొత్తం మీద లాభం దాదాపు 1200 కోట్ల రూపాయలు వరకు ఉంటుంది. కాగా వీటిలో 780 కోట్లు వరకు ఇన్‌కంటాక్స్ రూపంలో చెల్లిస్తాం. టాక్స్ చెల్లింపు తరువాత లాభం రమారమి 400 కోట్ల రూపాయల వరకు ఉండొచ్చు. అయితే భూగర్భ గనుల్లో టన్ను బొగ్గు ఉత్పత్తికి వ్యయం 3051 రూ॥లు అవుతుంది. దీనిని బాగా తగ్గించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఓ.సి గనుల ఉత్పత్తి వ్యయం 1130 రూ॥ ఉండబట్టే మనం లాభాలు సాధిస్తున్నాం అని అందరూ గమనించాలి."

## 12వ ప్రణాళికా కాలంలో 10,359 కోట్లతో కొత్త ప్రాజెక్టులు, పనులు చేపట్టనున్నాం



- శ్రీ బి. రమేష్ కుమార్, డైరెక్టర్ (పి&పి)

"11వ పంచవర్ష ప్రణాళికలో రూ॥ 3,800ల కోట్ల వ్యయంతో వివిద ప్రాజెక్టులు చేపట్టుడానికి నిర్ధేశించుకోగా ప్రణాళిక ప్రకారం 3,700 కోట్లను వివిద ప్రాజెక్టుల అమలుకు వెచ్చించి సఫలీకృతమయ్యాం. 12 వ పంచవర్ష ప్రణాళికలో అనగా 2012-13 తో ప్రారంభమయి 2016-17తో ముగిసే కాలానికి కొత్త ప్రాజెక్టుల కోసం 10,359 కోట్లరూపాయలను కేటాయించుకోవడం జరిగింది. వీటిలో 4,131 కోట్ల రూ॥లు సింగరేణి పవరు ప్రాజెక్టుకోసం ఖర్చుచేయనున్నాం. మిగిలిన దానితో అనేక కొత్త గనులు, ఓపెన్ కాస్ట్‌లు, మూత పడిన అండర్ గ్రౌండ్ గనులను ఓసిలుగా మార్చడం వంటి పనులకు కేటాయించనున్నాం. మొత్తంమీద 12 వ పంచవర్ష ప్రణాళిక మనకు ఎంతో ఆశావహంగా ఉంటుంది."

## ఉద్యోగులకే కాక సమీప గ్రామాల ప్రజాసంక్షేమానికి చర్యలు చేపడుతున్నాం



- శ్రీ టి.విజయ కుమార్, డైరెక్టర్ (పి.ఎ.&డబ్ల్యు)

"డిపెండెంట్లు ఉద్యోగాల కోసం ఎక్కువ కాలం నిరీక్షించకుండా ఫాస్ట్ ట్రాక్ పద్దతిలో ఇప్పటివరకు 130 మందికి ఈ ఏడాది ఉద్యోగాలు ఇప్పించాం. తగిన విద్యార్హతలు పెంచుకోవాలని ప్రోత్సహిస్తున్నాం. భూపాలపల్లిలో కొత్తగా 1,000 క్వార్టర్ల నిర్మాణం చేపట్టనున్నాం. గనుల్లో ఆసుపత్రుల్లో మొత్తం 57 చోట్ల రివర్స్ ఆస్మోసిస్ మంచి నీటి ప్లాంట్లను ఏర్పాటు చేశాం. కొత్తగూడెంలో సింగరేణి సౌజన్యంతో నిర్వహించిన ఆర్మీరిక్రూట్ మెంట్ ర్యాలీలో సింగరేణిచే శిక్షణ పొందిన 149 మంది ప్రాథమికంగా ఎంపికవడం జరిగింది. అదిలాబాద్ జిల్లా తిర్యాణి మండలాన్ని దత్తత తీసుకొని 31 కోట్ల రూపాయలతో అభివృద్ధి పరచడానికి నిర్ణయించి, తొలి దశలో 7.9 కోట్ల రూపాయలను విడుదలచేసి పనులు ప్రారంభించడం జరిగింది."

## ఈ ఏడాది చివరికల్లా ప్రతి గనిలోనూ మ్యాన్‌రైడింగ్ సిస్టం




- శ్రీ పి.విశ్వనాథ రాజు, డైరెక్టర్ (ఇ&యం)

"కార్మికుల సౌకర్యం, రక్షణను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికి 39 గనుల్లో మ్యాన్ రైడింగ్ సిస్టంలను ఏర్పాటు చేయడం జరిగింది. వీటిలో 25 చైర్‌లిఫ్ట్, 14 చైర్‌కార్‌తరహావి ఉన్నాయి. ఈ ఏడాది మరో ఏడు చైర్‌కార్ మ్యాన్ రైడింగ్ సిస్టంలను యాజమాన్యం ఏర్పాటు చేయనుంది. ఏడాది చివరికల్లా ప్రతి గనిలో ఏదోఒక మ్యాన్ రైడింగ్ సిస్టం ఉండనుంది. అదేవిధంగా గనుల్లో అవసరమైన పని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అదుపులో ఉంచేందుకు శీతలీకరణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించి ప్రయోగాత్మకంగా వి.కె.7 గనిలో అమలు జరిపాం. విద్యుత్తు పొదుపులో కూడా ఉద్యోగులు సహకరించడం హర్షనీయం. గత ఏడాది సగటున టన్ను ఉత్పత్తికి వినియోగం 14.5యూనిట్లు ఉండగా ఈ ఏడాది(2011-12) ఇది 12.76 యూనిట్లకు తగ్గడం సంతోషకరం."

# అన్వేషణ .. అన్వేషణ ... నిరంతరం అన్వేషణ

- అన్వేషించిన విస్తీర్ణం : 1330 చ.కి.మీ.
- వేసిన బోర్లు : 12,687
- చేసిన డ్రిల్లింగ్ : 24,95,249 మీటర్లు
- కనుగొన్న నిక్షేపాలు : 94,840 లక్షల టన్నులు
- తీసిన బొగ్గు : 9800 లక్షల టన్నులు




సింగరేణి సంస్థ బొగ్గును ఉత్పత్తి చేయడం వెనుక అనేక విభాగాల కృషి ఉంది. వీటిలో కీలకమైనదిగా గుర్తించదగినది - ఎక్స్‌ప్లోరేషన్ శాఖ. అనగా అన్వేషణ శాఖ ! భూమిలో బొగ్గు నిల్వలు ఎక్కడెక్కడ విస్తరించి ఉన్నాయి ? ఎంత లోతున, ఎంత వెడల్పున ఉన్నాయి? బొగ్గు నాణ్యత ఏమిటి ? మొదలైన విషయాలు తెలియజెప్పేదే ఈ ఎక్స్‌ప్లోరేషన్ శాఖ.

బొగ్గు ఉత్పత్తి చేయడం అనేది చివరి దశ అయితే మొదటి దశ ఎక్స్‌ప్లోరేషన్ శాఖదే ! రాత్రనకా పగలనకా, చలి ఎండా వానలను లెక్కచేయక, వేలాదికిలోమీటర్ల విస్తీర్ణంలో తన డ్రిల్లింగ్ యంత్రాలతో బొగ్గు అన్వేషణ చేస్తుంది - ఈ శాఖ ! సింగరేణి పుట్టి 123 ఏళ్లు కాగా అంతకు ముందు పదేళ్లనుంచే అడవుల్లో, లోయల్లో ఈ శాఖ తన అన్వేషణ ప్రారంభించడం గమనార్హం ! కేవలం బొగ్గునిల్వలు కనుగొనడమే కాదు, భూజల అధ్యయనం, జియో ఇంజనీరింగ్, ఎనలిటికల్ స్టడీస్, జియోలాజికల్ మోడలింగ్ మొదలైన అంశాలను ఈ శాఖ పర్యవేక్షిస్తుంది. ఎంతో ప్రాధాన్యతగల ఈ శాఖ గురించి ఈ ప్రత్యేక వ్యాసంలో వివరిస్తున్నాం.

## అన్వేషణా విభాగం ఏంచేస్తుంది?

ఎ) కొత్త బొగ్గు నిక్షేపాలను అన్వేషించటం

బి) నడుస్తున్న బొగ్గు బావులకు సహకరించటం

భూమిలోపలి పొరల్లో ఏ ప్రాంతంలో ఏ ఖనిజాలు ఉన్నాయి అనేది భారత ప్రభుత్వంవారి జియోలాజికల్ సర్వేఆఫ్ ఇండియావారు, మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ కార్పొరేషన్ శాఖ వారు - రీజినల్ ఎక్స్‌ప్లోరేషన్ పేరిట కిలోమీటర్‌కు ఒక బోరు చొప్పున వేసి భూమిలోపలి ఖనిజాలకు సంబంధించి ఒక సాధారణ అభిప్రాయం వ్యక్తం చేస్తారు. ఈ డ్రిల్లింగ్ 800 మీటర్ల లోతువరకు చేయడం వల్ల లోపల ఉన్న ఖనిజాల ఉనికి తెలుస్తుంది. ఈ ప్రాథమిక విశ్లేషణ ఆధారంగా సింగరేణి సంస్థ తన అన్వేషణ మొదలుపెడుతుంది. సింగరేణి తాను విస్తరించిన ప్రాణహిత - గోదావరిలోయ ప్రాంతంలో బొగ్గు నిక్షేపాల సమగ్ర సమాచారం తెలుసుకోవడానికి ప్రతి 400 మీటర్లకు ఒకబోరు చొప్పున విస్తారంగా డ్రిల్లింగ్ చేసి, బొగ్గు సమాచారాన్ని కోర్ ద్వారా సేకరిస్తుంది.

## గోదావరి లోయలోని బొగ్గు నిక్షేపాలు :

సింగరేణి కాలరీస్ కంపెనీ ఉత్పత్తి చేసే నేలబొగ్గు నిక్షేపాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గోదావరి ప్రాంతంలో 17వేలచ॥కిమీలవిస్తీర్ణంలో వ్యాపించి ఉండగా దీనిలో బొగ్గు అన్వేషణకు 1700 చ॥కి.మీ. ప్రాంతం మాత్రమే అనువైనదిగా గుర్తించబడింది. దీనిలో ఇప్పటివరకు 1330 చ॥కి.మీ.లలో మొదటి దశ అన్వేషణ (రీజనల్ ఎక్స్‌ప్లోరేషన్) పూర్తి అయింది. రాబోయే కాలంలో మిగిలిన 370చ॥కి.మీ.లప్రాంతములో ఈ అన్వేషణ కొనసాగుతుంది. సుమారు 600 చ॥కి.మీ.ల ప్రాంతములో వివరణాత్మక అన్వేషణ (డిటైల్డ్ ఎక్స్‌ప్లోరేషన్) కూడ పూర్తి అయ్యింది.

### అన్వేషణ అంశాలు-ఉద్యోగులు

అన్వేషణా విభాగము బొగ్గు అన్వేషణ కొరకు జియోలజి, డ్రిల్లింగ్, జియోఫిజిక్స్, హైడ్రోజియోలజి, జియోఇంజనీరింగ్, సర్వే, అనలిటికల్ స్టడీస్, జియోలాజికల్ మోడలింగ్ మరియు పర్యావరణ సంబంధిత అంశాలను శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనము చేస్తుంది. దీనికోసం అన్వేషణ విభాగములో మొత్తము 25 డ్రిల్లింగ్ యంత్రాలు, అనేక ఆధునిక యంత్రాలు వినియోగిస్తున్నారు.

వివిధ అంశాలపై వివరణాత్మకమైన సాంకేతిక సమాచారము సేకరించి విశ్లేషించడానికి మంచి అనుభవం గల శాస్త్రజ్ఞులు అన్వేషణా విభాగములో పని చేస్తున్నారు. వీరిలో భూవిజ్ఞాన శాస్త్రజ్ఞులు (47 మంది), డ్రిల్లింగ్ ఇంజనీర్స్ (17) భూభౌతిక శాస్త్రజ్ఞులు (6),భూజలశాస్త్రజ్ఞులు (4), మరియు సర్వేయర్లు (3) మొత్తం (77) మంది ఉన్నారు. వీరికి తోడు వివిధ స్థాయిలో 342 సూపర్ వైజరీ, సాంకేతిక, సంబంధిత ఇతర ఇబ్బంది పని చేస్తున్నారు.

## ఎండనకా వాననకా... అడవుల్లో కొండకోనల్లో...

ప్రతి 400 మీటర్ల దూరానికి ఒక బోరువేసి భూమిలోపలి పొరల సమాచారాన్నికోర్‌ద్వారా సేకరించడానికి డ్రిల్లింగ్ మిషన్లు పనిచేస్తాయి. కొత్త బొగ్గు నిక్షేపాలను అన్వేషించడం, నడుస్తున్న బొగ్గు బావులకు అవసరమగు కోరింగ్ మరియు నాన్ కోరింగ్ డ్రిల్లింగ్ కార్యక్రమాలను జరపడమే డ్రిల్ మిషన్ల పని. వార్షిక డ్రిల్లింగ్ మీటరేజ్ సుమారు 1,30,000 మీటర్లు కాగా, నెలకు ఒక డ్రిల్లు యొక్క ఉత్పాదకత 350 మీటర్లు ఉంటుంది. ఒక్కో చోట డ్రిల్లింగ్ 10 నుండి 15 రోజులవరకు పనిచేయాల్సి ఉంటుంది. డ్రిల్లింగ్ సిబ్బందికూడా మిషన్ పక్కనే నిర్మించే క్యాంపు (షెడ్లు)ల్లోనే ఉంటుంటారు. రోజుకు రెండు షిఫ్టుల్లో పని జరుగుతుంటుంది. కనుక వంటావార్పు, తిండి నిద్ర కూడా క్యాంపుల్లోనే ! మైదానాల్లో అయితే పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చుగాని, అటవీ ప్రాంతాల్లో, గ్రామాలకు దూరప్రాంతాల్లో జరిగే డ్రిల్లింగ్ కొంత సాహసోపేతంగానే ఉంటుంది. సింగరేణిలో ప్రస్తుతం 25 కోర్ డ్రిల్లింగ్ యంత్రాలు పనిచేస్తున్నాయి. ప్రతి డ్రిల్‌కు డ్రిల్లర్ అనబడే సూపర్‌వైజరు ప్రతి రోజు రెండు షిఫ్టులలో జరిగే డ్రిల్లింగ్ కార్యకలాపాలకు బాధ్యత కలిగి ఉంటాడు. డ్రిల్లింగ్ కార్యకలాపాలు నిరాటంకంగా కొనసాగడానికి ట్రక్కులు, ఆర్టిక్యులేటెడ్ క్రేన్లు, సర్వీస్ వ్యాన్లు, నీటి ట్యాంకర్లు, ట్రాక్టర్లు, జీపులు ఉన్నాయి. గత రెండు సంవత్సరాలకాలంలో పాత డ్రిల్స్ స్థానంలో 12 కొత్త డ్రిల్లింగ్ మిషన్లు కొనడం జరిగింది.



గోదావరి లోయలో బొగ్గు కొరకు అన్వేషణ 1870 సం॥నుండి నిరాటంకంగా కొనసాగుతుంది. ఇప్పటి వరకు (31 మార్చి 2011నాటికి) 12,687 బోర్లలో 24,95,249 మీటర్ల డ్రిల్లింగ్ చేయబడింది. వివరణాత్మక అన్వేషణ ద్వారా 31 మార్చి 2011 నాటికి 94,870 లక్షలటన్నులబొగ్గు నిక్షేపాలు నిర్ధారించబడినవి.

## అన్వేషణా విభాగంలో ఆధునిక టెక్నాలజీ

అన్వేషణా విభాగం ఆధ్వర్యంలో డ్రిల్లింగ్ తో పాటు అనుబంధంగా మరికొన్ని కార్యక్రమాలను నిర్వహిస్తుంది. వీటిలో ఆధునిక టెక్నాలజీని వినియోగిస్తుంది.

### జియో మోడలింగ్ :

సింగరేణి సంస్థ బొగ్గు నిక్షేపాల యొక్క జియోమోడల్‌ను తయారు చేసి విశ్లేషించడానికి మైనెక్స్ అనే ఆధునిక సాఫ్ట్‌వేర్‌లో హారిజోన్ అనే మాడ్యుల్‌ను ఉపయోగిస్తోంది. ఈ మైనెక్స్ సాఫ్ట్‌వేర్ ద్వారా జియోలాజికల్ మోడల్‌ను తయారుచేసి, అనువైన బొగ్గు గనిని రూపొందించటమే కాక దీర్ఘకాలిక బొగ్గు ఉత్పత్తి ప్రణాళికను కూడ తయారు చేసుకొనవచ్చు.

ఇలా రూపొందించబడే బొగ్గు నిక్షేపము యొక్క 3డి మోడల్, గని ప్రణాళికను రూపొందించటంలో ఎంతో సహాయపడుతుంది. బొగ్గునిక్షేపాన్ని ఈ 3డి మోడల్ ద్వారా కంప్యూటర్‌లో అన్ని కోణాలనుండి పరిశీలించే వీలు ఉన్నందు వలన సాధారణ రేఖా పటములకంటె చక్కగా అర్థము చేసుకోవడానికి, విశ్లేషించడానికి అనువుగా ఉంటుంది. కేవలం ఒక్కసారి పూర్తి సాంకేతిక సమాచారాన్ని కంప్యూటర్‌లో నిక్షిప్తం చేస్తే, దాన్ని ఉపయోగించడం ద్వారా గని రూపకల్పనకు కావలసిన వివిధ పటములను, రిపోర్టులను పొందగలం. ఇప్పటివరకు అన్వేషణ విభాగము ఈ మైనెక్స్ హారిజోన్ మాడ్యుల్ ఉపయోగించి దాదాపు 39 జియోమోడల్స్‌ను తయారు చేసింది.

### సీస్మిక్ సర్వే

సీస్మిక్ సర్వేలతో భూగర్భ బొగ్గు పొరలవిశ్లేషణ, అతి చిన్న ఫాల్ట్‌లను కూడ పసికట్టడం జరుగుతుంది. ఈ సర్వేలు 2డి, 3డి గా మన దేశంలో ఇప్పుడిప్పుడే బొగ్గు అన్వేషణలో ప్రాచుర్యంలోకి వస్తున్నాయి. దీనికి సంబంధించి మన లాంగ్‌వాల్ బ్లాకుల్లో 3డి సీస్మిక్ సర్వేను ప్రయోగాత్మకంగా చేపట్టడానికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి.

### జియోఫిజికల్ లాగింగ్

ఇక భూగర్భ పరీక్షలలో జియోఫిజికల్ లాగింగ్ ముఖ్యమైనది.



సాధారణంగా భూగర్భ అన్వేషణ కోసం బోర్లను వేసి, భూమి లోపలనుండి వచ్చే నమూనాలను పరిశీలించడం ద్వారా, భూగర్భ శాస్త్రజ్ఞులు భూమిలోపలి పొరలను నిర్ధారిస్తారు. కాని నమూనాలు ఉన్నా లేక పోయినా, బోరులోనికి ప్రోబ్ (సెన్సార్) అనే పరికరాన్ని పంపి, దాని ద్వారా బోరులోని వివిధ పొరలనుండి వెలువడే వివిధ స్పందనలను నమోదుచేసి, వాటిని విశ్లేషించడం ద్వారా, భూగర్భ పొరలమందం, అవి లభ్యమయ్యే లోతు, వాటి స్వరూపం మున్నగు సమాచారాన్ని, బోరు నుండి వెలికి తీసే నమూనాలతో అవసరం లేకుండానే విశదీకరిస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే, ఒక వైద్యుడు ఇ.సి.జి. పరిశీలించి మనిషి గుండె చప్పుళ్ళను పరీక్షించినట్లు భూభౌతిక శాస్త్రవేత్తభూగర్భం నుండి వచ్చే వివిధ రకాలస్పందనల ఆధారంగా భూ అంతర్భాగం లోని వివిధ రాతి పొరలమరియు బొగ్గు పొరలవివరాలను విశ్లేషిస్తాడు. మన అన్వేషణ విభాగం వారు ఇంగ్లాండు నుండి దిగుమతి చేసుకొన్న మూడు అత్యాధునిత జియోఫిజికల్ లాగర్లు, వివిధ సెన్సర్లను కలిగి ఉన్నాయి. బొగ్గు పరిశ్రమలో భూభౌతిక శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి లాభసాటిగా అన్వేషణ మరియు ఉత్పత్తిని పెంపొందించవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని మన సంస్థ గుర్తిస్తోంది.

### భూజల అధ్యయనము

సింగరేణి సంస్థ గనులకారణంగా భూగర్భ జలాలమీద ఉన్న ప్రభావాన్ని తెలుసుకోవడానికి అన్వేషణ విభాగములోని శాస్త్రజ్ఞులు గత పదమూడు సంవత్సరాలుగా సుమారు 260 బావులలో నీటి మట్టాలను పరిశీలిస్తూ వాటిని విశ్లేషిస్తున్నారు. ఈ బావులతో పాటు గనుల చుట్టు ప్రక్కల 10 కి.మీ పరిధి వరకు ప్రత్యేకంగా వేసిన 120 గొట్టపు బావుల నీటి మట్టాలను కూడా అధ్యయనం చేస్తున్నారు. తమ పరిశీలనలను రాష్ట్ర భూగర్భజలసంస్థ, కేంద్రీయ భూగర్భ జలసంస్థల అధ్యయనాలతో సరిపోల్చి చూసుకుంటూ అధ్యయనాన్ని కొనసాగిస్తున్నారు. వీరి అధ్యయనంలో సింగరేణి గనుల వల్ల భూగర్భ జలమట్టం తగ్గిపోవడమనేది జరగలేదని స్పష్టమయ్యింది.

### బొగ్గు వనరుల సమగ్ర సమాచార విధానము :

మన దేశంలో ఇప్పటివరకు చేసిన బొగ్గు అన్వేషణలో వెలువడిన అతివిలువైన సమాచారమును క్రోడీకరించి కంప్యూటర్‌లలో నిక్షిప్తం చేయడానికి భారత ప్రభుత్వము 5 సం॥ ప్రాజెక్టును సెప్టెంబరు 2004 నుండి 9 కేంద్రాలలో చేపట్టింది. ఇందులో సింగరేణి సంస్థలోని అన్వేషణ విభాగం కూడా ఒక కేంద్రము. అన్వేషణ సమాచారాన్ని పొందుపరిచే ఈ కార్యక్రమం చాలా చురుకుగా జరుగుతోంది.

### మన అన్వేషణ విభాగానికి ఐ.ఎస్.ఓ. 9001-2008:

**అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అన్వేషణకు సంబంధించి సమాచారాన్ని, నాణ్యత ప్రాతిపదికపై రూపొందించేందుకు గాను, అన్వేషణ విభాగము భూవిజ్ఞాన, డ్రిల్లింగ్, భూభౌతిక, భూజలవిజ్ఞాన మరియు భూసాంకేతిక పద్ధతులను ఉపయోగించి బొగ్గు అన్వేషణ గావిస్తున్నందుకు 31-10-2006 నుండి ఐ.ఎస్.ఓ. 9001:2008 సర్టిఫికేషన్ పొందింది. తరువాత రీసర్టిఫికేషన్ పొడిగించబడి ప్రస్తుతం అమలులో వుంది.**

## ఈ పరీక్షలు ఎంతో విశిష్టమైనవి



“CSIRO ఆస్ట్రేలియా వారి సాంకేతిక సహకారంతో అధిక ఉత్పత్తిని సాధించుటకు అనుకూలమైన కొన్ని లాంగ్‌వాల్ ప్రాజెక్టులను సింగరేణి సంస్థ గుర్తించింది. వాటిని డిజైన్ చేయుటకు కావలసిన జియోటెక్నికల్, హైడ్రో జియోలాజికల్, జియోఫిజికల్ మరియు ఇన్-పిట్ స్ట్రెస్ మెజర్ మెంట్ విషయాలపై సాంకేతిక సమాచారము సేకరించాలని సంస్థ నిర్ణయించింది. ఇందులో భాగంగా రామగుండం ప్రాంతంలోని అడ్రియాల లాంగ్‌వాల్ బ్లాక్‌లో 17 ఇన్-పిట్ స్ట్రెస్ మెజర్ మెంట్ పరీక్షలను, 30 పెర్మియబిలిటి పరీక్షలను, 77.5 మీటర్ల నుండి 522 మీటర్ల లోతు వరకు చేసిన బోర్‌లలో విజయవంతంగా నిర్వహించారు. **భారత దేశ బొగ్గు ఉత్పత్తి పరిశ్రమ చరిత్రలో మొట్టమొదటి సారిగా ఇంతలోతైన బోర్లలో నిర్వహింపబడిన ఈ పరీక్షలు ఎంతో విశిష్టమైనవి.** ఇదే విధమైన పరీక్షలను భూపాలపల్లి షాఫ్టు మరియు శాంతిఖని బ్లాకులలో కూడా నిర్వహించటం జరిగింది. ఈ పరీక్షలద్వారా వచ్చిన సమాచారం న్యూమెరికల్ మోడలింగ్‌కు ఎంతో విశిష్టమైనదిగా భావించడం జరుగుతుంది. మన సింగరేణి సంస్థ అన్వేషణా విభాగపు ప్రగతిలో ఇదొక మైలురాయి వంటిది.”

**- శ్రీ జాషువా జయదేవ్, చీఫ్ ఆఫ్ ఎక్స్‌ప్లోరేషన్**

# 2011-12 ఉత్పత్తి లక్ష్యాలను సాధించిన మన సంస్థ



2011-12 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను మన సింగరేణి సంస్థ సాధించింది. వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 510 లక్షల టన్నులు కాగా 522 లక్షల టన్నులు ఉత్పత్తి జరిగింది. లక్ష్యాల సాధనలో కొన్ని ఆటంకాలు ఎదురైనప్పటికీ సింగరేణీయులంతా కలిసి, తమ శక్తి సామర్థ్యాలన్నీ వినియోగించి వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడం జరిగింది. ఇది సింగరేణీయుల పట్టుదలకు, దీక్షా దక్షతలకు మరో చక్కని ఉదాహరణ.

## ఉత్పత్తి లక్ష్యాల సాధనలో అత్యుత్తమ గనులు, విభాగాలు

**ఏరియా**
**బెల్లంపల్లి**
లక్ష్యం :38.7 లక్షల టన్నులు
సాధించినది :47.8 లక్షల టన్నులు
శాతం :123

**ఓ.సీ గని**
**డోర్లీ ఓ.సీ**
(బెల్లంపల్లి)
లక్ష్యం : 70 లక్షల టన్నులు
సాధించినది : 162.7 లక్షల టన్నులు
శాతం : 232

**భూగర్భగని-మిషన్ మైనింగ్**
**కె.కె.2 ఇంక్లైన్**
(మందమర్రి)
లక్ష్యం : 1.00 లక్షల టన్నులు
సాధించినది : 1.49లక్షల టన్నులు
శాతం : 149

**భూగర్భగని-హ్యాండ్ సెక్షన్**
**ఆర్.కె.7 ఇంక్లైన్**
(శ్రీరాంపూర్)
లక్ష్యం : 40,000 టన్నులు
సాధించినది : 78,682 టన్నులు
శాతం : 196

**ఎస్.డి.ఎల్స్**
**ఆర్.కె.7 ఇంక్లైన్**
(శ్రీరాంపూర్)
175 టన్నులు
(సగటు ఉత్పత్తి రోజుకు)

**ఎల్.హెచ్.డి**
811 జి.డి.కె.11 — 912 జి.డి.కె.5
(రామగుండం-1)
221 టన్నులు — 263 టన్నులు
(సగటు ఉత్పత్తి రోజుకు)

**డిపార్ట్‌మెంటల్ ఓబి (షవల్స్)**
**ఆర్.జి.ఓ.సి-1**
(రామగుండం-3)
లక్ష్యం : 362.5 లక్షల క్యూబిక్ మీటర్లు
సాధించినది : 307.3 లక్షల క్యూబిక్ మీటర్లు
శాతం : 84

**అత్యధిక రైల్వే వ్యాగన్ లోడింగ్**
నింపిన వ్యాగన్లు
కొత్తగూడెం : 1,05,072
మణుగూరు : 1,00,343

## 11 వ పంచవర్ష ప్రణాళికా కాలంలో కంపెనీ సాధించిన ప్రత్యేకతలు

- ఈ ప్రణాళికా కాలం (2007-2012) లో 36%వృద్ధి రేటును సింగరేణిసాధించింది.
- 11వ పంచవర్ష ప్రణాళికా కాలంలో సింగరేణి సంస్థ 221 మిలియన్ టన్నులబొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 239 మిలియన్ టన్నులబొగ్గును వెలికి తీసి (108%) దేశ సేవలో తరించింది.
- కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేటు : సింగరేణి 6.7% వృద్ధి సాధించగా, భారత దేశం 5% కోలిండియా 4.4% వృద్ధిరేటును సాధించాయి.
- 2007-08 సమ్మె ఎరుగని ఏడుగా, డిసెంబర్ 2006 - జూలై 2008 మధ్యగల20 నెలలు సమ్మెఎరుగని నెలలుగా నమోదు కాబడ్డాయి.

# 2011-12 సంవత్సర ప్రధాన అంశాలు సాధించిన ప్రత్యేకతలు

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రాయల్టీ, సేల్స్‌టాక్స్, క్లీన్ ఎనర్జీస్, వర్క్స్ కాంట్రాక్టు టాక్స్, ఎంట్రీ టాక్స్ కింద చెల్లించిన మెత్తం రూ. 2,465 కోట్లు. పై 2,465 కోట్లలో రాష్ట్రానికి రూ. 1063 కోట్లు, కేంద్రానికి రూ. 1402 కోట్లు వివిధ రకాలపన్నులరూపంలో సింగరేణి చెల్లించింది.
- సింగరేణి తన వినియోగదారులకు 51.40 మిలియన్ టన్నులబొగ్గు సరఫరా చేయడం జరిగింది. గత ఏడాది చేసిన 50.05 మిలియన్ టన్నులకు ఇది 2.6% అదనం. సింగరేణి ఉత్పత్తి చేసిన బొగ్గులో 77% అనగా 39.64 మిలియన్ టన్నులు విద్యుత్తు సంస్థలకే సరఫరా అయింది.




## 2011-12 కు సంబంధించిన ముఖ్య సమాచారం

- మొత్తం ఉత్పత్తి 52.20 మిలియన్ టన్నులు
- దీనిలో భూగర్భ గనులనుండి 10.50 మిలియన్ టన్నులు
- బొగ్గు ఉత్పత్తి వ్యయం టన్నుకు రూ.3051 (భూగర్భగని)
- బొగ్గు ఉత్పత్తి వ్యయం టన్నుకు రూ. 1130 (ఓపెన్‌కాస్ట్ గని)
- సరాసరి బొగ్గు ఉత్పత్తి వ్యయం టన్నుకు రూ. 1570
- ఈ ఏడాది సగటు అమ్మకం ధర టన్నుకు రూ. 1676 (గత ఏడాది సగటు ధర రూ. 1554 మాత్రమే)
- కార్మికులకు 9వ వేజ్ బోర్డును జులై, 2011 నుండి అమలు చేసినందుకు అదనంగా అవుతున్న వ్యయం ఏడాదికి రూ. 435 కోట్లు.
  షిఫ్టుకు కార్మికుని సగటు ఉత్పత్తి (ఓ.ఎం.ఎస్ లేదా ఉత్పాదకత) సింగరేణి మొత్తంపై 3.96 టన్నులు. గత ఏడాది ఇది 3.59 టన్నులుగా నమోదైంది. అంటే 10% వృద్ధి ఉంది.
- శాఖా పరంగా ఓసీ గనుల్లో 77.26 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓ.బి.వెలికి తీయడం జరిగింది. గత ఏడాది తీసిన 64.85మిలియన్ క్యూబిక్ మీటర్ల కన్నా ఇది 19% అధికం.

# ఉర్రూతలూగించిన 'లిటిల్ అండ్ యంగ్ చాంప్స్'

రామగుండం-1 ఏరియాలో డిసెంబర్ 15, 16వ తేదీల్లో నిర్వహించిన సింగరేణి స్థాయి 'లిటిల్ అండ్ యంగ్ చాంప్స్ ఆఫ్ సింగరేణి' పోటీల్లో చిన్నారులు, యువత తమ పాటలు, నృత్యాలతో అందరినీ అబ్బుర పరిచారు. మూడు రీజయన్ల నుంచి 150 మంది పాల్గొనగా ఆర్.జి.1 ఏరియాలో వారికి చక్కని ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా నిర్మించబడిన సెట్టింగ్‌లో, జమ్మీ జిప్ కెమెరాలతో రెండ్రోజుల కార్యక్రమాన్ని వీడియో చిత్రీకరణ జరిపారు. ఆర్.జి-1 ఏరియా జి.ఎం. శ్రీ జి.కిషన్‌రావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. బహూమతి ప్రధానోత్సవ వేడుకకు ఆయనతో పాటు సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనసూయ కిషన్‌రావు, చీఫ్ ఐ. ఆర్. అండ్ వెల్ఫేర్ శ్రీ జి. శ్రీధర్ రెడ్డి, ఎస్వో శ్రీ రామ్మోహనరావు, ఎ.జి.ఎం శ్రీ జయరాంకృష్ణ, క్వాలిటి ఎ.జి.యం. శ్రీ.కె.లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు. డి.జి.ఎం పర్సనల్ శ్రీ మల్లయ్య పంతులు చీఫ్ కన్వీనర్ గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో పర్సనల్ శాఖ అధికారులు శ్రీ కృష్ణప్రభు, శ్రీ పోతరాజు, కో ఆర్డినేటర్ శ్రీ జాకబ్, ఏరియాల కమ్యూకేషన్ కో ఆర్డినేటర్లు, సివిల్, ఎలక్ట్రికల్ శాఖలవారు తదితరులు సహకరించారు. సి.పి.ఆర్.ఒ. శ్రీ ఎస్.చంద్రశేఖర్ సారథ్యంలో సి.సి.ఓ. శ్రీ గణాశంకర్‌పూజారి ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసి నిర్వహించడం జరిగింది. ఈ తరహా కార్యక్రమ నిర్వహణ పై , ఏర్పాట్ల పై పాల్గొన్నవారంతా తమ హర్షం ప్రకటించారు.







# శ్రీరాంపూర్ జి.ఎం. కార్యాలయ ఉద్యోగుల వితరణ



శ్రీరాంపూర్ ఏరియా జి.ఎం కార్యాలయ సిబ్బంది, అధికారులు కల్సి ఒకచక్కని వితరణ కార్యక్రమం చేపట్టారు. ఏరియాలోనిర్వహించబడుతున్న స్వర్ణస్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాల అభివృద్ధిని కాంక్షిస్తూ స్వచ్ఛంధంగా తాము సమకూర్చిన విరాళాలతో (19 వేలు రూపాయల)తో ఫర్నీచరు, ఫ్యాను, టీవీ, అల్మరా, పుస్తకాల వంటివి కొనుగోలు చేశారు. విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల నిర్వహకురాలు శ్రీమతి పుష్పలతకు, ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ టి.నాగేశ్వరావు వీటిని అందజేశారు. ఇటువంటి వితరణ కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా ఉద్యోగులను కోరారు. కార్యక్రమంలో ఎ.జి.యం పర్సనల్ శ్రీ వి.వి.ఎస్.ఎన్. మూర్తి, పి.యం శ్రీ శర్మ పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఎ.జి.ఎం. కార్యాలయ ఉద్యోగులు శ్రీ ఆర్. ప్రసాద్ నేతృత్వంలో శ్రీ సంపత్, శ్రీ రాళ్ల బండిరాజన్న తదితరులు కృషి చేశారు.

# భూపాలపల్లి సమీప గ్రామాల్లో త్రాగునీటి సరఫరా

భూపాలపల్లి ఏరియా పరిధిలోని కొన్ని గ్రామాల్లో త్రాగునీటి యద్దడి నివారణకు సింగరేణి యాజమాన్యం చొరవ చూపి "షేప్" నిధులతో ట్యాంకర ద్వారా మంచినీరు అందించడానికి నిర్ణయించింది. ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ నాగభూషణ రెడ్డి ఈ పథకాన్ని మార్చి 26న పరుశురాం పల్లిలో ప్రారంభించారు. ఈ గ్రామంతో పాటు జంగాలపల్లి, వెంకటేశ్వర పల్లి, రవినగర్ గ్రామాలకు ఇదే విధంగా ఎండాకాలం మొత్తం నీరు అందించనున్నారు. త్రాగునీరు అందించడంపై గ్రామస్థులు, స్థానిక నేతలు సంతోషం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏజిఎమ్ శ్రీ సత్తయ్య, ఏజీఎమ్ (పి) శ్రీ కె.బి. ఎస్. సాగర్, డిజిఎమ్ శ్రీ ఎస్. కవీంద్ర తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు

సింగరేణి సేవా సమితి ఆర్జీ-1 ఆద్వర్యంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులను ఏప్రిల్ 22వ తేదీన జనరల్ మేనేజర్ శ్రీ.బి.కిషన్ రావు గారు ప్రారంభించారు. స్థానిక సెయింట్ పాల్స్ హైస్కూల్ వారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో ఉద్యోగుల, మాజీ ఉద్యోగుల, పరిసర ప్రాంత పిల్లలు మరియు గృహిణులు , వివిధ సంస్థలలో పనిచేయుచున్న ఉద్యోగులు దాదాపు 130 మంది అభ్యర్థులు తమ పేర్లు నమోదు చేసుకొని శిక్షణ పొందుతున్నారు. ఎజియం (పర్సనల్) శ్రీ మల్లయ్యపంతులు, పర్సనల్‌మేనేజర్ శ్రీ పోతరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాలి ఉమెన్, ఫాదర్ శ్యామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.



# దేశ బొగ్గు అవసరాలు తీర్చడమే మన ప్రధాన కర్తవ్యం



**"మనకున్న బొగ్గు వనరులు, ఉత్పత్తికున్న అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకొంటూ అత్యాధునిక టెక్నాలజీ ద్వారా అధికోత్పత్తితో ముందుకు సాగుతున్నాం. అలాగే పెరుగుతున్న డిమాండ్ దృశ్యా ఇతర రాష్ట్రాల్లో గల కొన్ని బొగ్గు బ్లాకులను చేపట్టి మరింత బొగ్గును ఉత్పత్తి చేయాలిని సంకల్పించి ఆ బ్లాకులను ఇప్పించమని బొగ్గు శాఖవారిని కోరాం. ఆ ప్రక్రియ కొనసాగుతోంది. ఇవి మనకు కేటాయిస్తే వాటి ద్వారా కూడా బొగ్గు ఉత్పత్తి చేసి, దేశ బొగ్గు అవసరాలను పూర్తి స్థాయిలో తీర్చాలన్నదే ఉద్దేశ్యం. అదే మన ప్రధాన కర్తవ్యం." అంటున్నారు డైరెక్టర్ ప్లానింగ్ & ప్రాజెక్ట్స్ శ్రీ బి.రమేష్‌కుమార్. ఇంటర్వ్యూలో ముఖ్యాంశాలు.**

**2012-13 లో మనం నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యంగురించి వివరిస్తారా?**

ముందుగా గత ఏడాది ఉత్పత్తి లక్ష్యాలను అనేక ఆటంకాలు ఎదురైనప్పటికీ మంచి పట్టుదలతో సాధించిన సింగరేణీయులందరికీ నా ప్రత్యేక అభినందనలు. ఈ ఆర్థిక సంవత్సరం (2012-13) 540 లక్షలటన్నులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. దీనిలో 158 లక్షలటన్నులబొగ్గు భూగర్భగనులనుంచి, 382 లక్షలటన్నులు ఓసి గనుల నుంచి తీయాల్సి ఉంది. ఈ లక్ష్యాలు కూడా సాధించి మనపై ఆధారపడిన చిన్న,పెద్దపరిశ్రమలన్నింటికీ సకాలంలో బొగ్గు అందించాల్సి ఉంది.

**ఈ ఏడాది వచ్చే కొత్త గనులు ఏమిటి? పాతగనులు ఏమైనా మూత పడనున్నాయా ?**

రామగుండం -2 ఏరియాలో జిడికె-8ఎ గనిలో యూజీ మైనింగ్ పద్ధతి ద్వారా తీసే బొగ్గు నిల్వలపూర్తిగా రాబట్టాం. కనుక ఇది మూసివేయడం జరిగింది. ఏడాదికి 3 లక్షలటన్నులబొగ్గు ఉత్పత్తి చేసే ఆర్‌కె న్యూటెక్ గనిని షార్ట్‌వాల్ తరహా మైనింగ్‌కి అంతా సిద్ధం చేశాం. డి.జి.ఎం.ఎస్ అనుమతులు రాగానే ఇది ప్రారంభమవుతుంది. ఆర్.కె.సి.ఓసి గని స్టేజి-1కి క్లియరెన్సు వచ్చింది. స్టేజి -2కి కూడా క్లియరెన్సు రాగానే అది కూడా ప్రారంభించడం జరుగుతుంది. 2013-14 లో ప్రతిష్టాత్మకమైన అడ్రియాల ప్రాజెక్టు నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభమవుతుంది. ఏడాదికి 28 లక్షలటన్నులబొగ్గును తీసే ఈ ప్రాజెక్టు దేశంలోనే పెద్దది. మనకెంతో గర్వకారణమైనదని చెప్పొచ్చు. కె.కె.-2, జిడికె-8 భూగర్భ గనులు 2013-14 లో మూతపడనున్నప్పటికీ వీటిలో మిగిలి ఉన్న బొగ్గు నిల్వలు ఓపెన్ కాస్ట్ మైనింగ్ ద్వారా వెలికి తీసేందుకు అవకాశాలున్నాయి. బెల్లంపల్లి ఏరియాలోని శాంతిఖని నుండి లాంగ్‌వాల్ పద్ధతిలో బొగ్గు తీయడానికి అవసరమైన గేట్‌రోడ్ నిర్మాణ సన్నాహాలు 2013-14 లో చేపట్టనున్నాం.

**కంపెనీ చేపట్టనున్న భారీ లాంగ్ వాల్ ప్రాజెక్టులగురించి వివరించండి ?**

అడ్రియాల లాంగ్‌వాల్ 2013 సెప్టెంబర్ ప్రాంతంలో ఉత్పత్తి ప్రారంభిస్తుంది. 2012 నాటికే యంత్ర సామాగ్రి అంతా సమకూర్చు కొంటాం. కానీ ఉపరితలంపైన ఆ యంత్రాల మీద కార్మికులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. తర్వాత యంత్రాలను లోపలికి పంపుతాం. కెటికె లాంగ్‌వాల్ (భూపాలపల్లి)ని టి.పి.ఓ పద్ధతిలో నిర్వహించనున్నాం. ఇది 2014 అక్టోబరు నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తుంది. ఈ ప్రాజెక్టు నుంచి ఏడాదికి ఉత్పత్తి అయ్యే బొగ్గు 27 లక్షల టన్నులు మొత్తం కూడా పక్కనే ఉన్న కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టుకు సరఫరా చేయనున్నాం.

**12 వ పంచవర్ష ప్రణాళికలో (2012-17) లో మన ఉత్పత్తి లక్ష్యాలు ఎలా ఉండబోతున్నాయి?**

11 వ పంచవర్ష ప్రణాళికా కాలంలో (2007-12) లో మనం 36 శాతం అభివృద్ధితో బొగ్గు లక్ష్యాలు సాధించాం. ఇది దేశ బొగ్గు పరిశ్రమలచరిత్రలో గొప్ప రికార్డు. 12వ ప్రణాళికాకాలం(2012-17)లో గల ఐదేళ్ళలో ఏవిధంగా బొగ్గు ఉత్పత్తి చేయాలనేది ప్రణాళికలు సిద్ధం చేసి సమర్పించాం. 2012-13 లో 53.10 మిలియన్ టన్నుల లక్ష్యంతో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించి, చివరి 2016-17 సంవత్సరంలో 57 మిలియన్ టన్నులు సాధించాలని నిర్ణయించాం. అయితే గత అనుభవం దృష్ట్యా ఈ లక్ష్యాలు కూడా అధిగమించి ఇంకా ఎక్కువ ఉత్పత్తి సాధించగలమని నమ్ముతున్నాను.

**భూ నిర్వాసితులకు, పునర్‌నిర్మిత గ్రామాల్లో మనం ఎలాంటి సేవలందిస్తున్నాం ?**

సింగరేణి వలన భూనిర్వాసితులైన వారికి చట్ట ప్రకారం మనం రిహాబిలిటేషన్ మరియు రీసెటిల్‌మెంట్ ఏర్పాట్లు చేస్తున్నాం. బెల్లంపల్లి రీజియన్‌లో వెనుకబడిన ప్రాంతమైన తిర్యాణి మండలపరిధిలో కొత్త ఓసీ గనులు రావడం జరిగింది. ఇక్కడ ఎక్కువగా గిరిజనులు నివసిస్తున్నారు. కనుక ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి అదనంగా సుమారు 31,39 కోట్ల వ్యయంతో రోడ్లు, పాఠశాలలు, కమ్యూనిటీ హాల్స్, మంచి నీటి సౌకర్యం ఏర్పాట్లు వంటి పనులు చేపడుతున్నాం. అంతేకాక సమీప గ్రామాల్లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటి కింద కూడా వైద్య శిబిరాలు, మంచినీటి సరఫరా, మౌళిక సదుపాయాలకల్పన వంటివి చేపడుతూనే ఉన్నాం.

**రక్షణ పెంపుకు ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారు?**

భూగర్భ గనుల్లో సైడ్ రూఫ్ ఫాల్స్ జరగకుండా ఆధునిక రూఫ్ బోల్టింగ్ విధానం అన్ని గనుల్లో అమలు చేస్తున్నాం. అంతేకాకుండా రూఫ్, సైడ్‌వాల్స్ కి సంబంధించిన సమాచారం గురించి కేవలం సూపర్‌వైజర్లు పైనే ఆధారపడకుండా అత్యాధునిక యంత్ర పరికరాలను కొనుగోలు చేస్తున్నాం. వీటి పనితీరు విశ్లేషించుకొని అన్ని గనుల్లో వీటిని ప్రవేశపెడతాం. తద్వారా రక్షణను పెంచనున్నాం. ఓసిగనుల్లో ప్రమాదాల నివారణకు డంపర్లు ఇతర భారీ వాహనాలకు వన్‌వే ట్రాఫిక్ ఏర్పాటు చేస్తున్నాం. అవుట్ సోర్సు కార్మికులకు కూడా విటిసి ట్రైనింగ్ తప్పని సరిచేశాం. దాదాపు అన్ని గనుల్లో మ్యాన్ రైడింగ్ సిస్టంలఏర్పాటు చేశాం. గంటపాటు ప్రాణ వాయువు అందించే పరికరాలు ఇవ్వడం ద్వారా ఉద్యోగులరక్షణకు పూర్తి స్థాయి చర్యలు తీసుకొంటున్నాం.

**బొగ్గుతో పాటు ఇతర వ్యాపారాల్లోకి వెళ్ళేక్రమంలో మన ప్రగతి ఎలా ఉంది?**

జైపూర్ దగ్గర మనం నెలకొల్పుతున్న సింగరేణి పవర్ ప్రాజెక్టు పనులు వేగంగా సాగుతున్నాయి. 2015 ఫిబ్రవరి నాటికి మొదటి యూనిట్, 2015 జూలై నాటికి రెండో యూనిట్ నుండి విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా లభించే లాభాలు తిరిగి మన సంస్థ అభివృద్ధికే వెచ్చించనున్నాం. అలాగే విండ్ ఎనర్జీ, సోలార్ ఎనర్జీకి

**ఇతర ప్రాంతాల్లో బొగ్గు బ్లాకులు కోసం మనం చేస్తున్న ప్రయత్నాలు గురించి వివరించండి?**

మనకున్న బొగ్గు వనరులు, ఉత్పత్తి కున్న అవకాశాలు తగ్గనున్న దృష్ట్యా ఇతర రాష్ట్రాల్లో గలబొగ్గు బ్లాకుల్లో కొన్న ఇప్పించమని బొగ్గు శాఖవారిని కోరాం. ఆ ప్రక్రియ కొనసాగుతోంది. ఇతర రాష్ట్రాల్లో బొగ్గు బ్లాకులు మనకు కేటాయిస్తే వాటి ద్వారా బొగ్గు ఉత్పత్తి చేసి మన వినియోగదారుల అవసరాలను పూర్తి స్థాయిలో తీర్చాలన్న మన ఉద్దేశ్యం. ఏపిజెన్‌కోకి కేటాయించిన తాడి చర్ల బొగ్గు బ్లాకును ప్రభుత్వం వారు బొగ్గు ఉత్పత్తి చేసి ఇవ్వాలని మనకి అప్పగించారు. ప్రస్తుతం ఎక్స్‌ప్లోరేషన్ పనులు, ఇతర పనులు నడుస్తున్నాయి. ఇక్కడ ఉత్పత్తి కానున్న బొగ్గు భూపాలపల్లిలోని కాకతీయ థర్మల్ కేంద్రం వారికి సరఫరా చేస్తాం. గతంలో అప్పగించిన తాడి చర్ల -2 బ్లాకును తిరిగి మనకే అప్పగించాలని కోరాం. అది జరిగితే అక్కడ మనమే బొగ్గు ఉత్పత్తి చేస్తాం. అలాగే మధ్యప్రదేశ్ లో ఎ.పి.ఎం.డి.సి. వారికి కేటాయించిన సులియారీ బ్లాకులో వారి కోరికపై మనమే మైనింగ్ యాక్టివిటీ నిర్వహిస్తున్నాం. ఏటా 5 మిలియన్ టన్నులు ఉత్పత్తి ఇక్కడ తీయడం జరుగుతుంది. సింగరేణి ఎన్.టి.పి.సి వారి జాయింట్ వెంచర్ కంపెనీ ఆధ్వర్యంలో చత్తీస్‌గడ్‌లోని తలాయ్ పల్లి బొగ్గు బ్లాకులో "డెవలప్ అండ్ ఆపరేషన్" పద్ధతిని పనిచేయడానికి ఒప్పందం జరిగింది. ఒకటి రెండు సంవత్సరాలలో ఇది ఉత్పత్తి సాధిస్తుంది. ఏటా 18 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేయడం ద్వారా మనమూ కొంత లాభాలు ఆర్జించనున్నాం. ఇంకాకొన్ని ప్రైవేట్ సంస్థలకు బిజినెస్ డవలప్‌మెంట్ యాక్టివిటీ కింద సేవలందిస్తూ కొంత సంపాదించనున్నాం.

సంబంధించిన ప్రతిపాదనలు నడుస్తున్నాయి. మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్ వారి కాప్టివ్ పవర్ ప్లాంటు సామర్థ్యాన్ని 150 మెగా వాట్లకు పెంచుతూ జాయింట్ వెంచర్‌గా దీన్ని నిర్వహించుకొనే ప్రతిపాదనలు నడుస్తున్నాయి. దీనివల్ల మనకూ ఎంతో ప్రయోజనం కలుగుతుంది.

ఓసీ గనులకు కావాల్సిన పేలుడు పదార్థాలు తయారీ యూనిట్లు రెండింటిని ఇప్పటికే కంపెనీ నిర్వహిస్తోంది. కొత్తగా ఎస్.ఎం.ఇ.అనే టెక్నాలజీతో మరో రెండు ప్లాంటులను రామగుండం, మణుగూరులో ఏర్పాటు చేయనున్నాం. దీనివల్ల మనకు కావాల్సిన ఎక్స్‌పోజిక్స్ మనమే తయారు చేసుకోగలం.

**2020 కి మన కంపెనీ ఎలా ఉండబోతోంది?**

మన కంపెనీ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది. బొగ్గు, విద్యుత్ ఉత్పత్తి, జాయింట్ వెంచర్స్ వంటి ఇతర పనులను చేపట్టడం ద్వారా బహుముఖ వ్యాపార కంపెనీగా మన సంస్థ ఎదిగి ఆర్థికంగా బాగా బలపడనున్నదని భావిస్తున్నాను.

81-82 లో 12 మిలియన్ టన్నులు ఉన్న మన ఉత్పత్తి ఇప్పటికి 50 మిలియన్ టన్నులను దాటింది. దీనికి కారణం ఆధునిక టెక్నాలజీనే. సాంకేతికంగా ఉద్యోగులు కూడా ఎదగాలి. టెక్నికల్, ఇంజనీరింగ్. ఐటి, విద్యలో నిపుణత ఎంతో అవసరం. రానున్న 20 ఏళ్ళలో సాంకేతిక విద్యార్హతలున్న వారికి సింగరేణిలో ఉద్యోగావకాశాలు ఉంటాయి.

**గ్రీన్ ఫీల్డు ప్రాజెక్టు గురించి వివరించండి?**

గ్రీన్ ఫీల్డు ప్రాజెక్టులయిన గుండాలమండలపరిధిలో 28.65 చ.కిమీ లో 287 మిలియన్ టన్నులు బొగ్గు ఉంది. ఇక్కడ తక్కువ నాణ్యత, తక్కువ మందం, జియాలాజికల్ డిస్ట్రబెన్సెస్ ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఇంకా అన్వేషణ కొనసాగించవలసి ఉంది. ఇక్కడ బొగ్గు ఉత్పత్తి 13 వ పంచవర్ష ప్రణాళికా కాలంలో కార్యరూపం దాల్చవచ్చు. తాడిచర్ల బ్లాకును 2016-17 లో ప్రారంభించవచ్చు. మహాదేవపూర్ 257 మిలియన్ టన్నులు ఉన్నకొత్త బ్లాకు. దీనికి అటవీ శాఖ అనుమతి అవసరం. ఇక్కడ బొగ్గు నాణ్యత తక్కువ. ఇది 14 వ పంచవర్ష ప్రణాళికా కాలంలో గాని కార్యరూపం దాల్చక పోవచ్చు. రాబోయే కాలంలో మన సంస్థ మన రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాల్లో కూడా బొగ్గు, ఇతర వ్యాపార రంగాల్లోకి వెళ్ళి అభివృద్ధి పథంలోకి పోనుంది. దీనికి ఉద్యోగులు స్థానికలసహకారం ఎంతో అవసరం.



సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా బి.టి.జి. (బాయిలర్, టర్బైన్, జనరేటర్) ప్యాకేజికి సంబంధించి నోటిఫికేషన్ ఆఫ్ అవార్డ్ పత్రాలను నవంబర్ 11న బి.హెచ్.ఇ.ఎల్. ప్రతినిధి శ్రీ ఎ.కె.గుప్త (ఎ.జి.యం)కు అందజేస్తున్న మన డైరెక్టర్ పి.& పి. శ్రీ బి. రమేష్ కుమార్.

# బెల్లంపల్లి ఏరియా డోర్లి ఓసీ-2 గనిలో బొగ్గుఉత్పత్తి ప్రారంభం



బెల్లంపల్లి ఏరియాలో డోర్లి-2 బొగ్గుగనిలో ఫిబ్రవరి 17వ తేదీన బొగ్గు ఉత్పత్తిని మన డైరెక్టర్ ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ శ్రీ బి.రమేష్ కుమార్ ప్రారంభించారు. ఏడాదికి 7లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసేలక్ష్యంతో ప్రారంభమైన ఈ గని జీవిత కాలం 10 సంవత్సరాలు. సుమారు 200 మంది ఉద్యోగులు దీనిలో పనిచేస్తారు. గని నుంచి వెలికి తీయనున్న బొగ్గు నిల్వలు 67 లక్షల టన్నులు. నిర్ణయించిన లక్ష్యాలను రక్షణతో సాధిస్తూ పురోగమించాలని డైరెక్టర్ (పి అండ్ పి) శ్రీ బి.రమేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ జనగామ నాగయ్య, ఖైరిగూడ, డోర్లీ ఓసీ గనుల పి.ఓ. శ్రీ ఎస్.జనార్ధన్‌రావు, డోర్లి-2 మేనేజర్ శ్రీ అశోకచంద్ర రెడ్డి, ఏరియా ఇంజనీర్ శ్రీ వై.డి.వి.ప్రసాదరావు, డిజిఎం పర్సనల్ శ్రీ ఎ. ఆనందరావు, డిజి.ఎం. సివిల్ శ్రీ పి.నాగేశ్వరావు, ఎస్టేట్స్ మేనేజర్ శ్రీ ఎ.ఆర్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణాప్రాంత ఆర్మీరిక్రూట్‌మెంట్ ర్యాలీకి భారీ స్పందన

సికిం[ద్రాబాద్ ఆర్మీరిక్యూట్‌మెంట్ కార్యాలయం వారి ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ కంపెనీవారి సౌజన్యంతో ఖమ్మంజిల్లా కొత్తగూడెంలో తెలంగాణా ప్రాంత యువకుల కోసం ఆర్మీరిక్రూట్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జనవరి 2 నుంచి 9వ తేదీ వరకూ జరిగిన కార్యక్రమంలో దాదాపు 12 వేల మంది యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ మెగా కార్యక్రమానికి సింగరేణి సంస్థ అన్నిరకాల వసతులను, సౌకర్యాలను సమకూర్చింది. సి.ఎం.ఓ.ఎ.ఐ ఉద్యోగులు, స్థానికులు, యువకులకు ఉచితంగా భోజన ఏర్పాట్లు చేశారు. మన ఛైర్మన్ అండ్ ఎం.డి. శ్రీ ఎస్. నర్సింగ్‌రావు, డైరెక్టర్ 'పా' శ్రీ టి.విజయ కుమార్ క్యాంపును సందర్శించారు. కల్నల్ శ్రీ వికాస్ గ్రోవర్ సారథ్యంలో జరిగిన ఈ క్యాంపు నిర్వహణకు శ్రీ ఇ.వి.పురుషోత్తం జి.ఎం (పర్సనల్), శ్రీ రాంభద్రిరాజు జి.ఎం (సివిల్), శ్రీ జి. శ్రీధర్ రెడ్డి, (ఛీఫ్.ఐ.ఆర్. అండ్ వెల్ఫేర్) తదితరులు సహకరించారు.

**ప్రతిభ చాటిన సింగరేణి యువకులు:** సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో దీనికోసం పెద్ద ఎత్తున నిర్వహించిన ఆర్మీ ట్రైనింగ్ క్యాంపుల నుంచి 528 మంది ఈ ర్యాలీలో పాలొన్నారు. అన్ని రకాల పరీక్షలలో తమ ప్రతిభ చూపారు. వీరిలో మొత్తం 119 మంది రాత పరీక్షకు ఎంపికవడం గమనార్హం.







## పేద గిరిజనులకు రగ్గు దుప్పట్ల పంపిణీ

మందమర్రి ఏరియా సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో లక్సెట్టిపేట మండలం కోలంగూడ గిరిజన గ్రామంలోని పేదలకు రగ్గుదుప్పట్లను నవంబర్ 21 వ తేదీన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎంప్లాయిస్ వైవ్స్ అసోసియేషన్ మందమర్రి ఏరియా అధ్యక్షురాలు శ్రీమతి పద్మజారాణి మల్లేష్ ముఖ్యాతిథిగా పాల్గొని ప్రసంగించారు. గిరిజన విద్యార్థులకు సింగరేణి పాఠశాలల్లో చదువుకొనే విధంగా యాజమాన్యం అవకాశంకల్పిస్తోందనీ, దీన్ని సద్వినియోగం చేసుకోవాలనీ గిరిజనులను కోరారు. దాదాపు వంద మంది గిరిజనులకు రగ్గుదుప్పట్లను పంపణీచేయడం జరిగింది. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ శ్రీ అక్కిరాజు, కో ఆర్డినేటర్ వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి ఆసుపత్రిలో గిరిజనుడికి శస్త్ర చికిత్స

ఖమ్మంజిల్లా టేకులపల్లి మండలం బర్లగూడెం గ్రామానికి చెందిన పూనెం సమ్మయ్య ప్రమాదవశాత్తు చెట్టుపైనుంచి పడగా కాలు విరిగి ఎముక బయటకు వచ్చింది. పట్టించుకొనేవారు కరువవడంతో అతను మంచంమీదనే ఉంటూ లేవలేనిస్థితిలో ఉండడాన్ని ఎస్.ఐ. శ్రీ వెంకటరావు గమనించి అదే సమయంలో బోడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న సింగరేణి అధికారులు శ్రీ చందర్‌రావు, శ్రీ రంగరాజు, డా॥ స్టాలిన్ లకు తెలిపారు. దీనిపై స్పందించిన అధికారులు సింగరేణి ప్రధాన ఆసుపత్రికి సమ్మయ్యను తరలించి శస్త్రచికిత్స చేయించారు. తప్పని స్థితిలో కాలులో కొంతభాగాన్ని తొలగించాల్సి వచ్చింది. ఆపరేషన్ తర్వాత పూర్తిగా కోలుకొని ప్రస్తుతం కర్రల సహాయంతో అతను నడవ గలుగుతున్నాడు. ప్రాణాపాయస్థితినుంచి రక్షించినందుకు సమ్మయ్యతో పాటు గ్రామస్తులు సింగరేణికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నారు.









# ఘనంగా సింగరేణి ఆవిర్భావదినోత్సవం - ప్రతీచోట పైకెగసిన సింగరేణి పతాక



సింగరేణికాలరీస్‌కంపెనీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను డిసెంబర్ 23న సింగరేణి అంతటా వినూత్నమైన పద్ధతిలో జరుపుకొన్నారు. అన్ని కార్యాలయాలు, గనుల మీద సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించి, "జయము, జయము, జయమూ, జయహో సింగరేణి మాతా" అనే ఉద్వేగ భరిత గీతంతో ఉద్యోగులంతాఒకే కుటుంబం స్ఫూర్తిని చాటారు.



**కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలో** డైరెక్టర్ 'పా' శ్రీ టి. విజయ్ కుమార్ ఐ.ఎ.ఎస్., సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించి అభినందనలు తెలిపారు. డైరెక్టర్ (ఫైనాన్స్) శ్రీ ఎస్. వివేకానంద్, డైరెక్టర్ (ఇ &ఎమ్) శ్రీ విశ్వనాథ రాజు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు. ఏరియాల్లో ఏరియా ఉన్నతాధికారులు, గనుల్లో గని అధికారులు సింగరేణి పతాకాలను ఆవిష్కరించి ఉద్యోగుల్లో సింగరేణి స్ఫూర్తిని నింపారు. అదే రోజు సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉద్యోగులు, పిల్లలు, స్త్రీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఏరియా స్థాయిలో ఉత్తమ సేవా కార్యకర్త, ఉత్తమ స్వయం ఉపాధి యువతకు జ్ఞాపికలు అందజేశారు. వివిధ ఏరియాల్లో జరిగిన కార్యాక్రమాల చిత్రమాలిక ఇది.





















# హైద్రాబాద్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌లో సేవాసమితి స్టాల్

హైద్రాబాద్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌లో ఈ ఏడాది కూడా మన సింగరేణి సేవాసమితి 'ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని' ఏర్పాటుచేయడం జరిగింది. 'సేవా' అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాదత్తాత్రేయులు ఈ స్టాల్‌ను ప్రారంభించి స్వయం ఉపాధియూనిట్ల ద్వారా ఉత్పత్తి అయిన వస్తువులను ఇక్కడ అమ్ముకోవడానికి సింగరేణి సంస్థ యిచ్చిన సదవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్టాలును శ్రీమతి విజయలక్ష్మి రమేష్ కుమార్ ( డైరెక్టర్ పి అండ్.పి. శ్రీ బి.రమేష్ కుమార్ సతీమణి) సందర్శించి విక్రయదారులను పోత్సహించారు. ఈ స్టాలులో వివిధ ఏరియాలకు చెందిన స్వయం ఉపాధి యూనిట్ల మహిళలు వచ్చి తమ వస్తువులు విక్రయించారు. 2006 నుంచి క్రమం తప్పకుండా ప్రతీఏటా నిర్వహిస్తున్న స్టాలు వలన వస్తువుల విక్రయాలలో మెళకువలు, వినియోగదారుల యిష్టాయిష్టాలు, ధరలు, ఇతరులఉత్పత్తులతో మన వస్తువుల పోలిక మొదలైన విషయాలలో మంచి అవగాహన కలుగుతోందని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా విక్రయదారులు తెలిపారు. ముగింపు కార్యక్రమంలో శ్రీమతి ఇందిరా దత్తాత్రేయులు, ఎస్.ఇ.శ్రీ జయకర్ జాన్‌సన్, పర్సనల్ మేనేజర్ సింగరేణి సేవాసమితి శ్రీ వి.ఎన్.ఆర్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.





# 'మహిళా చైతన్యం మరింత పెరగాలి'

సింగరేణి మహిళలు స్వయం ఉపాధి శిక్షణలు పొంది స్వంతగా ఉపాధి సాధించడం ఎంతో గర్వించదగిన విషయమని, ఈ చైతన్యం సింగరేణి అంతటా ఇంకా రావాలని శ్రీమతి టి. సుందరీ మణి (డైరెక్టర్ 'పా' శ్రీ టి. విజయ్ కుమార్ సతీమణి) పిలుపునిచ్చారు. డిసెంబర్ 6వ తేదీన ఆమె రామగుండం-3 ఏరియాలో మహిళలకు ఉద్దేశించిన టైలరింగ్ సెంటర్‌ను ప్రారంభించి వారితో మాట్లాడారు. గతంలో శిక్షణ పూర్తి చేసుకొన్న వారికి సర్టిఫికెట్లు అందచేశారు. అలాగే మహిళలు సొంతగా నిర్వహిస్తున్న స్వయం ఉపాధి యూనిట్లను సందర్శించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షులు శ్రీమతి ఉమాదేవి భాస్కరరావు, శ్రీమతి లైజా ఆంథోనీరాజా, శ్రీమతి రజనీ వసంత కుమార్, శ్రీమతి అఫ్రోజ్, శ్రీమతి మెర్సీ హేమలత, డి.జి.ఎం. పర్సనల్ శ్రీ ఎం.డి. అబ్బాస్, పి.ఎం. శ్రీ ఆర్.సి.వి. రాజు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి సౌజన్యంతో రామగుండంలో వృద్ధాశ్రమం ప్రారంభం



శ్రీ ధర్మశాస్త్ర నిత్యాన్నదాన వేదిక (స్వచ్ఛంద సంస్థ) అభ్యర్థన మేరకు రామగుండం -1 ఏరియా సింగరేణి యాజమాన్యం తిలక్‌నగర్ లో నిరుపయోగముగా ఉన్న కోటి రూపాయల విలువ గల ఒక భవన సముదాయాన్ని వృద్ధాశ్రమం కోసం కేటాయించింది. కంపెనీ దీనిని రూ 6.5 లక్షల వ్యయంతో ఆధునీకరించి వృద్ధాశ్రమానికి అందజేసింది. అలాగే ఈ వృద్ధాశ్రమం కోసం జి.డి.కె. 2, 2ఏ ఉద్యోగులు, అధికారులు కలిసి లక్షాయాభై అయిదు వేల రూపాయల విరాళాలతో ఒక మినరల్ వాటర్ ప్లాంట్‌ను బహూకరించారు. వృద్ధాశ్రమాన్ని జనరల్ మేనేజర్ ఆర్జీ-1 శ్రీ.బి.కిషన్‌రావు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా చీఫ్ జనరల్ మేనేజర్ సి.పి & పి. శ్రీ ఎ. మనోహర్ రావు పాల్గొన్నారు. వీరితో పాటు జి.యం ఆర్జీ-3 సిహెచ్. నర్సింహారావు, జి.యం.ఆడ్రియాల ప్రాజెక్ట్, శ్రీ బి.బాస్కరరావు, ఎజియం. శ్రీ కె. లక్ష్మీనారయణ, ఏజంట్ శ్రీ రవి సుధాకర్, డి.జి.యం. (పర్సనల్) శ్రీ సి.మల్లయ్య పంతులు, శ్రీ ధర్మశాస్త్ర నిత్యాన్నధాన వేదిక వ్యవస్థాపకులు శ్రీ కౌటం బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ బైస రఘుసింగ్, మాజీ.యం.పి.పి. శ్రీమతి కందుల సంధ్యారాణి, 'సేవా' అధ్యక్షులు శ్రీమతి అనసూర్య కిషన్‌రావు, శ్రీమతి విజయలక్ష్మి మనోహర్ రావు, శ్రీమతి ఉమ బాస్కర్‌రావు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.



# సింగరేణి వ్యాప్తంగా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా





సింగరేణి వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం ప్రకాశంస్టేడియంలో జరిగిన ప్రధాన కార్యక్రమంతోపాటు అన్ని ఏరియాల్లోనూ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గనులు కార్యాలయాలు, స్టేడియంగ్రౌండ్సులో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగిన కార్యక్రమానికి మన సంస్థ ఛైర్మన్ అండ్ ఎం.డి.శ్రీఎస్.నర్సింగ్‌రావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన సతీమణి శ్రీమతి వినతనర్సింగ్‌రావు, మనడైరెక్టర్లు శ్రీ జె.వి దత్తాత్రేయులు, శ్రీ బి.రమేష్ కుమార్, ఎస్. వివేకానంద్, శ్రీ టి. విజయకుమార్, ఐ.ఎ.ఎస్., శ్రీ విశ్వనాథరాజు, గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ గట్టయ్య, సి.ఎం.ఓ.ఎ.ఐ. అధ్యక్షులు శ్రీ ఎం.ఎస్. వెంకట్రామయ్య తదితరుల సమక్షంలో ఉత్తమ సింగరేణీయులు, ఉత్తమ అధికారులు, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథి తనసందేశంలో అవాంతరాలను అధిగమించి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను, రక్షణతో సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రదర్శించిన కవాతులు, నృత్యాలు అందరినీ అలరించాయి.







## వివిధ ఏరియాల్లో గణతంత్ర దినోత్సవాల చిత్రమాలిక


మందమర్రిలో...

కొత్తగూడెం ప్రధానకార్యాలయంలో డైరెక్టర్ 'పా' శ్రీ టి.విజయ్ కుమార్ ఐ.ఎ.ఎస్. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏరియాల్లో వైభవోపేతంగా జరిగిన రిపబ్లిక్ దినోత్సవేడుకల్లో స్థానిక సి.జి.ఎం, జి.ఎంలు జాతీయ పతాకాలను ఆవిష్కరించి ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. సింగరేణి వ్యాప్తంగా గల పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు స్ఫూర్తిదాయకమైన అంశాలతో ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఉత్తేజపరిచాయి.


భూపాలపల్లిలో.....


మణుగూరులో...


రామగుండం-1లో...


రామగుండం-2లో...


శ్రీరాంపూర్‌లో.....


రామగుండం-3లో...


కొత్తగూడెంలో...


ఇల్లందులో...


బెల్లంపల్లిలో...



# ఇన్‌సర్వీస్ అభ్యర్థులతో సింగరేణి సెక్యూరిటీశాఖ పరిపుష్టం

**సింగరేణి సంస్థ ఆస్తులపరిరక్షణ, దొంగతనాలనివారణ మొదలగు బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్.అండ్.పి.సి. విభాగాన్ని గత 4 ఏళ్ళ కాలంగా మరింత పటిష్టపరుస్తున్నారు. సిబ్బంది కొరత లేకుండా ఆసక్తి గలఇన్‌సర్వీసు ఉద్యోగులతో పరిపుష్టం చేస్తున్నారు. పోలీసు, మిలటరీ శిక్షణలకు తీసిపోనివిధంగాట్రైనింగ్ ఇస్తున్నారు.**



ఎస్.అండ్.పి.సి.విభాగాన్ని సిబ్బంది కొరతలేకుండా ఇన్‌సర్వీస్ ఉద్యోగులతో పటిష్టపరుస్తున్నారు. 7వ తరగతి కనీస విద్యార్హతతో పాటు ఎస్.ఎస్.సి విద్యార్హతలున్న వారికి మెరుగైన అవకాశాలు కల్పిస్తూ 2008 నుంచి ఇన్‌సర్వీసు ఉద్యోగులను ఆహ్వానించడం జరిగింది. ఇప్పటి వరకూ 400 మంది ఈ విధంగా ఎస్.అండ్.పి.సి. శాఖలో చేరారు.

గతానికి భిన్నంగా కొత్తగా నియుక్తులైన వారికి 6వారాల ఇండక్షన్ ట్రైనింగ్‌ను ఇస్తున్నారు. ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటూ, సిబ్బందిని వివిధ విభాగాల్లో సుశిక్షితులుగా మలుస్తోంది. కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో సెక్యూరిటీ అధికారి శ్రీ జాకీర్‌హుస్సేన్ సారథ్యంలో ఇస్తున్న శిక్షణ- ఆర్మీ, పోలీసు శిక్షణలను తలపింప జేస్తుంది. అంతేకాకుండా సెక్యూరిటీ గార్డులకు వివిధ రకాల శిక్షణలను నిరంతరాయంగా ఇస్తూ సెక్యూరిటీ సిబ్బందిని తమ విధిలో మంచి నిష్ణాతులుగా తీర్చి దిద్దుతున్నారు. వీరికి అందించే శిక్షణల్లో ఇంటిలిజెన్స్ శిక్షణ, ట్రాఫిక్, ఫస్ట్ ఎయిడ్, అనార్మడ్ కంబాట్, రిఫ్రెషర్, పిటి, మాస్ డ్రిల్ వంటివి ఉన్నాయి. 2012 ఏప్రిల్ నాటికి సింగరేణిలో దాదాపు 1700 మంది సెక్యూరిటీ సిబ్బంది ఉండగా జనరల్ మజ్దూర్‌లు తదితర కేడర్‌ల నుంచి ఎంపిక కాబడిన వారి సంఖ్య 268. మహిళలు 134 మంది ఉన్నారు.వీరంతా శిక్షణానంతరం ప్రస్తుతం వివిధ ప్రదేశాల్లో విధులు నిర్వహిస్తున్నారు.



### మహిళా ఎస్.అండ్. పి.సి. సిబ్బంది :

గతానికి భిన్నంగా ఇపుడు మహిళా ఉద్యోగుల్ని కూడా ఎస్.అండ్. పి.సి. లోనికి తీసుకొంటున్నారు. తగిన దేహదారుఢ్యం, చురుకుదనం గల ఇన్‌సర్వీస్ మహిళలను సెక్యూరిటీ గార్డులుగా ఎంపిక చేస్తున్నారు. ఆసుపత్రులు, మహిళా కళాశాల, మహిళా సమూహాలు ఉన్న ప్రదేశాల్లో వీరిసేవలను వినియోగించడం జరుగుతోంది. ఎస్.అండ్.పి.సి. ఇండక్షన్ శిక్షణ పూర్తయిన తర్వాత నిర్వహించే పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమానికి మన డైరెక్టర్లందరూ అతిథులుగా పాల్గొంటున్నారు. డైరెక్టర్ పా శ్రీ టి.విజయకుమార్, డైరెక్టర్ (ఫైనాన్స్) శ్రీ ఎస్.వివేకానంద్ ఎస్.అండ్ పి.సి. సిబ్బందికి చక్కని శిక్షణ ఇస్తుండటం పై తమ హర్షం ప్రకటించారు. ఆస్తులరక్షణలో, దొంగతనాలు అరికట్టడంలో అంకిత భావంతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. శిక్షణాకాలంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన వారికి కూడా బహుమతులను ప్రధానం చేయడం జరుగుతోంది.





**‘క్రమశిక్షణ, నిజాయితీ పెరుగుతోంది’**



**“కొత్తగా ఎంపికైన వారికి ఇస్తున్న ఆరువారాలశిక్షణ - సిబ్బందిని మంచి క్రమశిక్షణ, అంకిత భావం గలసైనికులవలె మారుస్తోంది. ఈ శిక్షణ వారి వ్యక్తిగత జీవితంలో సైతం మంచి ఆరోగ్యకర మార్పులు తెస్తోంది. దురలవాట్లు పూర్తిగా దూరం చేసి, మానసికంగా, శారీరకంగా ధృఢత్వం గలవారిగా సిబ్బందిని తీర్చిదిద్దుతోంది. ఫలితంగా వీరు పనిచేస్తున్న ప్రాంతాల్లో మెరుగైన ఫలితాలు కన్పిస్తున్నాయి.” - శ్రీ జి.శ్రీధర్‌రెడ్డి, జియం, సెక్యూరిటీ & ఎడ్యుకేషన్**

# ఒక వ్యక్తి తనకు ఎంత బి.ఎం.ఐ. ఉంటే వూబకాయుల జాబితాలో ఉన్నట్టు ?

**ఒక వ్యక్తి ఎంత బరువు ఉంటే వూబకాయులజాబితాలో ఉన్నట్టు ? లేదా అధిక బరువుతో ఉన్నట్టు ? సాధారణంగా మనం ఎత్తు, బరువు నిష్పత్తిలో లావుగా ఉన్నామని లేదా సన్నగా ఉన్నామని అంచనాలు వేసుకొంటుంటాం. కాని వైద్యపరిభాషలో ఊబకాయానికి, అధికబరువుకి బి.ఎం.ఐ అనే ఒక లెక్కతో అంచనాకు వస్తుంటారు. ఇంతకీ బి.ఎం.ఐ. అంటే ఏమిటి ? ఈ దిగువన భారతీయ బి.ఎం.ఐ. గురించి డా॥ రమేష్‌బాబు వివరిస్తున్నారు. కింద ఇచ్చిన లెక్క ప్రకారం ఎవరికి వారు తమ బి.ఎం.ఐ ఎంతో తెలుసుకోవచ్చు. అధిక బరువు ఉంటే అది ఎలా తొలగించుకోవాలో కూడా వివరించబడింది.**



భారతీయులశరీరాకృతి ప్రకారం... బీఎంఐ 23 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే అధిక బరువుకూ, 27 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే వూబకాయానికి సూచికగా తీసుకోవచ్చు.మరి బి.ఎం.ఐ.(బాడీ మాస్ ఇండెక్స్) ని ఎలా లెక్కకడతారు?

$$\text{బీఎంఐ} = \frac{\text{బరువు (కిలోలు)}}{\text{ఎత్తు} \times \text{ఎత్తు (మీటర్లు)}}$$

**ఈ క్రింది రెండు ఉదాహరణలు చూద్దాం.**

1) రాజలింగు బరువు 75 కేజీలు. ఎత్తు150సెం.మీ.(అనగా 1.50 మీటర్లు) అనుకుందాం.

ఇతని బి.ఎం.ఐ. = $\frac{75}{1.50 \times 1.50} = 33.33$

అంటే రాజలింగు బి.ఎం.ఐ. 27 కన్నా ఎక్కువగా అనగా 33.3 ఉంది. కనక ఇతనికి ఊబకాయం ఉందని తెలుసుకోవాలి.

2) సత్తయ్య బరువు 60 కేజీలు. ఎత్తు 170సెంమీ. (1.70 మీటర్లు) అనుకుందాం.

ఇతని బి.ఎం.ఐ. = $\frac{60}{1.70 \times 1.70} = 20.76$

అంటే సత్తయ్య బి.ఎం.ఐ. 23 కన్నా తక్కువ అనగా 20.76 ఉంది కనక ఇతను అధిక బరువులో లేడని, సాధారణ బరువుతో ఆరోగ్య కరంగా ఉన్నాడని అర్థమవుతుంది.

**అధిక బరువు, ఊబకాయంతో కలిగే అనర్థాలు :**

1. గుండె జబ్బులు, గుండె పోటు, యాంజైన, రక్తపోటు, గుండె వైఫల్యం, అధిక కొలెస్ట్రాల్, అంతర్నాళాల్లో రక్తం గడ్డకట్టడం
2. మధుమేహ వ్యాధి- టైపు 2 డయాబిటీస్
3. నిద్రలో శ్వాశ తీసుకోవడానికి కష్టంగా ఉంటుంది
4. కొన్ని రకాలక్యాన్సర్‌జబ్బులు
5. కీళ్ళ నొప్పులు, గౌట్, నడుము నొప్పి
6. శరీర ఆకృతితో పలు మార్పులు
7. పెళ్ళైన తరువాత గర్భందాల్చడంలో ఇబ్బందులు, పిల్లల పుట్టుకలో కొన్ని అవలక్షణాలు
8. ఫంగల్ చర్మ వ్యాధులు ఎక్కువ
9. రుతుక్రమములో తేడాలు
10. డిప్రషన్, సమాజములో ఒంటరితనము, అధిక బరువు లేదా ఊబకాయం ఉందని తెలిసినా కంగారు పడాల్సిన పనిలేదు. తగు జాగ్రత్తలు తీసుకొంటే సాధారణ బరువుకు చేరుకోవచ్చు.

**బీ.ఎం.ఐ. (బాడీ మాస్ ఇండెక్స్) సూచిక**

| | | |
|---|---|---|
| 18.5 కంటే తక్కువఉంటే | - | బరువుతక్కువ |
| 18.5 నుండి 24.9 వరకు | - | ఆరోగ్యకరం |
| 25 నుండి 29.9 వరకు | - | స్థూలకాయం, అధికబరువు |
| 30 అంతకంటే ఎక్కువ | - | ఊబకాయం |
| 40 అంతకుంటే ఎక్కువ | - | వ్యాధిగ్రస్థ ఊబకాయం |

**ఊబకాయానికి కారణాలు :**

ఎక్కువ క్యాలరీస్ ఆహరము తీసుకోవడం, శరీర వ్యాయామము లేకపోవడం,వంశ పారంపర్యం, ఎండో క్రయిన్ అసమతుల్యత, ఏ కారణము తెలియనివి.

**అధిక బరువు తగ్గాలంటే ఏం చేయాలి ?**

ఎక్కువ పీచు పదార్థాలు ఉన్న ఆహారము, ఆకు కూరలు , కాయగూరలు, గింజలు గల ఆహరము తీసుకోవాలి. రోజూ వ్యాయామము చేయాలి. ఆహారము తక్కువగా తీసుకోవాలి. థైరాయిడ్ జబ్బులు ఉన్నాయేమో తనికీ చేయించుకోవాలి.


అధిక బరువు చాలా మందిని వేధించే సమస్య, అలాంటివారు ఈ ఎనిమిది సూత్రాలూ పాటిస్తే శ్రమ లేకుండానే బరువు తగ్గిపోతారు అంటున్నారు బ్రిటీస్ పోషకాహార నిపుణలు

1. బరువు తగ్గాలనుకునే వారు వారానికి ఒక రోజు అన్ని పూటలూ భోజనానికి బదులుగా కూరగాయలూ ఆకు కూరలసలాడ్ తీసుకొంటే ఫలితం ఉంటుంది. అంతేకాదు, ఆ పోషకాలూ విటమిన్లుతో చర్మానికి నిగారింపు పెరుగుతుంది.
2. తగిన చోటు, సమయం చూసుకొని కూర్చొని భోంచేయాలి. దాంతో ఆహారాన్ని బాగా నములుతారు. ఫలితంగా త్వరగా జీర్ణమవుతుంది.
3. సాధ్యమైనంత చిన్నసైజు ప్లేటులో భోంచేస్తే మీకు తెలియకుండానే పూటకు కనీసం 250 క్యాలరీలలైనా తగ్గించి తింటారు.
4. నిద్రలేచిన గంటలోపే బ్రేక్‌ఫాస్ట్ పూర్తిచేయడం మంచిది. ఆలస్యంగా తినడం వల్ల రెండు భోజనాలమధ్య సమయం తగ్గి కొవ్వు పెరుగుతుంది.
5. రోజూ పాలఉత్పత్తులు ఎంతో కొంత పరిమాణంలో తీసుకోవాలి. వీటిలోని కాల్షియం కొవ్వుని కొంత మేరకు తగ్గించగలదు.
6. వ్యాయామం చేసిన తర్వాత 30-60 నిమిషాలలోపు భోంచేయడం మేలు. కొత్తగా చేరే క్యాలరీలను శరీరం అలసిపోయినపుడు వెంటనే ఉపయోగించు కుంటుంది.
7. భోజనానికి ముందు నారింజలాంటి నిమ్మ జాతి పండు సగం తింటే బరువు తగ్గుతారని ఓ పరిశోదన.
8. వారంలో మూడు రోజులు గుడ్లు, ఒకపూట చేప తినడం కూడా బరువు తగ్గించేందుకు ఉపయోగపడుతుంది.

కనుక పై సూచనలు పాటిస్తూ డా॥ సలహాల మేరకు జాగ్రత్తలు తీసుకొంటే ఆరోగ్యంగా జీవించవచ్చు.

# మోకాళ్ళ నొప్పుల నివారణకు చేయదగిన వ్యాయామం

ఇటీవలి కాలంలో సాధారణంగా మనకు వినిపించే ఫిర్యాదు మోకాళ్ల నొప్పులు. మందులు వాడడం తోనే ఇవి నయంఅవుతాయని అనుకుంటారు కొందరు. కాని కొన్ని రకాల వ్యాయామాలు చేయడం ద్వారా మోకాళ్ళ నొప్పుల నుండి ఉపశమనం పొందవచ్చు. పక్క చిత్రంలో చూపించిన విధంగా ప్రతి రోజూ వ్యాయామం చేస్తే ఫలితం మీకే తెలుస్తుంది. ఈవిధంగా నిత్యం వ్యాయామంచేస్తే నొప్పులు తగ్గిపోవడమే కాక మోకాళ్ళలో బలంకూడా చేకూరుతుంది. నొప్పి తగ్గడానికి చాలా మంది సొంతగా మాత్రలు మింగుతుంటారు. ఇది ఏమాత్రం తగిన పనికాదు. అధికంగా నొప్పినివారణ మందులు వాడితే మూత్రపిండాలకు ప్రమాదమని గమనించాలి.



## మా అభిప్రాయం

సింగరేణి యాజమాన్యం సింగరేణీయులసమాచారంలో ఎన్నో విషయాలను పొందుపరుస్తూ భూత భవిష్యత్తు వర్తమాన కాలల్లో సింగరేణి గురించి తెలియజేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ పుస్తకంలో సింగరేణి సాధించిన విజయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా సమితి ద్వారా కార్మికులపిల్లలకు, భార్యలకు కల్పిస్తున్న అనేక సదుపాయాలను కూడా పొందుపరచడం చాలా సంతోషించతగ్గవిషయం కార్మికులకు సరిపోయినన్ని సింగరేణీయుల సమాచారం పుస్తకాలు ముద్రించి సకాలంలో అందజేయాలని కోరుచున్నాను.

**- దమ్మాలశ్రీనివాస్,** జనరల్ మజ్దూర్, ఆర్‌కె-7, శ్రీరాంపూర్.

ఈనాడు సింగరేణి యాజమాన్యం కార్మికులకు అందజేస్తున్న సింగరేణి సమాచారం అను పుస్తకం కార్మికులకు వారి కుటుంబాలకు ఒక చక్కటి సమాచార వారధిగా ఉంటూ ఎన్నో తెలియని విషయాలు తెలుపుతూ అందంగా కార్మికులముందుకు వస్తుంది. సింగరేణి వ్యాప్తంగా వివిధ ఏరియాలలో జరుగుచున్న కార్యక్రమాలు మాకు కళ్ళకు కట్టినట్లుగా చూపిస్తోంది. ఈ పుస్తకం రెండుమాసాలకు ఒకసారి కాక ప్రతి నెలా క్రమం తప్పకుండా కార్మికులకు అందేలా చూడాలని కోరిక

**- గజెల్లి రాజలింగం,** కోల్ కట్టర్, శ్రీరాంపూర్.

మీరు కార్మికులకు అందజేస్తున్న సింగరేణీయులసమాచారం అనే పుస్తకం ఎంతో విలువైనదిగా అందరికి ఉపయోగపడేదిగా ఉంటుందని భావిస్తున్నాను. కంపెనీలో జరిగే ప్రతిసన్నివేశం, ప్రణాళికలు, భవిష్యత్తు కార్యాచరణలను పారదర్శకంగా ప్రతి ఒక్క కార్మికునికి తెలియజేస్తూ, కార్మిక లోకానికి సింగరేణిలో తనవంతు కర్తవ్యాన్ని ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వారి మనసులను దోచుకుంటున్నదనడం సందేహం లేదు. కాని ఈ పత్రిక ప్రతి ఒక్క కార్మికునికి అందాలి, ఏదో కొన్ని పత్రికలు పంపించినంత మాత్రాన సరిపోదని నా భావన. ముందు ముందు తగినన్ని కాపీలు ముద్రించి ఈ పత్రికను అందరికి అందిస్తారని ఆశిస్తూ.

**- నాగెల్లి సమ్మయ్య,** ఫ్యూన్,పర్సనల్ డిపార్ట్‌మెంట్, శ్రీరాంపూర్

మన కంపెనీ నుండి వెలువడుతున్న సింగరేణీయులసమాచారం చాలా బాగుంది. వివిధ సంక్షేమ సమాచారం అందరికీ తెలియపరుస్తున్నారు. ఉదా : గనుల్లో శుద్దిపరచిన మంచినీటి సరఫరా ఆర్.ఓ.ప్లాంట్లు,మహిళలకు అక్షరాస్యత కార్యక్రమాలు,మత సామరస్య ప్రదర్శనలతో ప్రోగ్రాం, ఓపెన్‌కాస్ట్ ఓవర్‌బర్డెన్ నుండి ఇసుక తయారీ, అంతే కాకుండా సింగరేణిలో జరుగుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలు అందరికీ తెలియజేస్తున్నారు చాలా సంతోషం. కాని వర్కర్లందరికీ ఈ బుక్స్ అందేలా చూస్తే బాగుంటుందని మనవి.

**- కె. సత్యనారాయణ,** జూ.అసిస్టెంట్, పర్సనల్ డిపార్ట్‌మెంట్, శ్రీరాంపూర్.

సింగరేణి సమాచార పత్రిక కార్మికులందరికి అందేవిధంగా ఉండాలి. కలర్‌ఫొటోలతో ప్రింట్ చేయడం చాలా మంచిగా ఉంది. సమాచార పత్రిక యందు కొన్ని కార్మికులకు సంబంధించిన కథలు ఏర్పాటు చేయడం మంచిది. ఈ పత్రిక ఉద్యోగుల భార్యలపై, కుటుంబీకులపై ఎంతో ప్రభావం చూపుతోంది.

**- సయ్యద్ ఉమర్,** ఫ్యాన్ ఆపరేటర్, మణుగూరు

సింగరేణి సమాచార పత్రిక చదివాను. దానియందు సింగరేణిలో జరిగే పథకములన్నింటిని చాలా చక్కగా వివరించారు. ఈ యొక్క సింగరేణీయుల సమాచారం పత్రిక ఎక్కువ కాపీలు ముద్రించి అందరికి అందిచేలా చూడగలరు.

**- ఎండి.ఖలీలుల్ రహమాన్,** అసిస్టెంట్‌సూరింటెండెంట్,పి.కె.-1, మణుగూరు

సింగరేణి సమాచార పత్రిక ద్వారా సింగరేణి యాజమాన్యం అమలు చేస్తున్న కార్యక్రమాలు కార్మికులు, వారి కుటుంబీకులకు తెలియజేయడం చాలా సంతోషంగా వుంది. ఇంక ముందు సింగరేణి యాజమాన్యం ఇంకా మంచిపథకాలను చేపట్టి కార్మిక కుటుంబాలు ముందుకు సాగేటట్లు చూడాలనీ విజ్ఞప్తి చేయుచున్నాను.

**- ఎ.శ్రీనివాసరావు,** జనరల్ మేనేజర్,పి.కె.-2, మణుగూరు

### ఎస్.ఎం.ఎస్. సందేశాలు

The Singareni in house telugu magazine is excellent and improved alot in its features. The colour pages are excellent and gave an added attraction. The book material is worthy and the concerned persons work in bringing the magazine so elegantly is highly appriciable.

**- Murali,** Dypm,PM wing Corporate.

Editor jee,
I am Lakshmi working at Manuguru area. I would like to appriciate the message 'Why this tension' written by S. Chandra Sekhar Editor in Chief and the Kavitha "Mounam o goppavaram" by Sri. E. Narsinga Rao, PRO. published in Singareni Samacharam last issue. I request you to kindly convey my appreciation to both of them. Wish to see such good work further.

**- Lakshmi,** Civil Dept, Manuguru.

గత సంచికలోని ఆరోగ్య సూత్రాలు, పాతజ్ఞాపకాలు నాకెంతో నచ్చాయి. నాటి సింగరేణి చిత్రాలు చూస్తుంటే మన పూర్వీకులను పలకరించినంత ఆనందంగా ఉంది. సమాచారం పత్రికను మాకుటుంబంలోని వారంతా చదువుతారు. ఇది మాఅందరికీ ఎంతో నచ్చింది.

**-కె.శ్రీనివాస్,** సెక్యూరిటీ గార్డు, కార్పొరేట్.

# మణుగూరులో వికలాంగుల దినోత్సవం 'సెంట్రల్ ఫంక్షన్'



ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి వ్యాప్తంగా ఉన్న వికలాంగుల పాఠశాలల విద్యార్థుల కోసం మణుగూరులో డిసెంబర్ 10 వతేదీన సెంట్రల్ ఫంక్షన్‌ను నిర్వహించారు. దీనిలో దాదాపు 130 మంది విద్యార్థులు పాల్గొనగా వీరికి వివిధ రకాల క్రీడా సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభ చాటారు. ఈ పోటీలను మణుగూరు జి.ఎమ్. శ్రీ ఆర్.ఎస్. మంత్రి ప్రారంభించారు. ముగింపు ఉత్సవానికి ఆయనతో పాటు జనరల్ మేనేజర్ పర్సనల్ శ్రీ ఇ. వి. పురుషోత్తం, చీఫ్ ఐ.ఆర్.& వెల్‌ఫేర్ శ్రీ జి.శ్రీధర్ రెడ్డి అతిథులుగా పాల్గొని పిల్లలను వారి తల్లితండ్రులను అభినందించారు. వికలాంగుల పాఠశాలల నిర్వాహకులు శ్రీ డి.కృష్ణ కుమార్ (మనో చైతన్య -గోదావరి ఖని) శ్రీ కె.వెంకటప్పయ్య ( మనో వికాస్ - మందమర్రి) శ్రీ టి.డి.వి. ప్రసాద్ (సత్యసాయి - మణుగూరు) తదితరులు ప్రసంగించారు. డి.జి.ఎమ్ పర్సనల్ శ్రీ శివరాం రెడ్డి, ఎస్.ఓ.టు జి.ఎమ్. శ్రీ సుబ్బారావు, పి.ఎమ్. శ్రీ మురళీ సాగర్, డి.వై.పి.ఎం. శ్రీ ఎస్. రమేష్ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు.



## కలసి బ్రతుకుదాం

- ఖాదర్‌భాషా, అసిస్టెంట్ సూపరింటెండెంట్,
సెంట్రల్ స్టోర్సు కొత్తగూడెం.

నిద్ర లేచాయి పక్షులు - నాకంటే ముందుగా
అవి వాలాయి మాతోటపైన - గుంపులుగుంపులుగా
నా అలికిడి విన్నాయి - రివ్వుమని ఎగిరాయి
మొక్కలు తెచ్చినాటాను - నీళ్ళు పోసి పెంచాను
పూత చూసి మురిశాను - పండ్లకొరకు ఆగాను
ఎవరితోటని వాలాయి - ఎవరి సొమ్మని తిన్నాయి
మనసుకుదుట పరిచాను - తరచి తరచి చూసాను

మొక్కలు పుట్టింది దేనినుంచి - నీళ్ళు వచ్చింది ఎక్కడి నుంచి
ఎవరు నరికారు మేటి అడవులు - ఎవరు కూల్చారు వాటి గూళ్ళు
పక్షులకిలకిలారావాలు - పంచవన్నెలరామచిలుకలు
ఉడుతలకిచకిచలు - కోయిలమధుర గీతాలు
మనసు పెట్టి వినలేదా - సొగుచూసి పరవశించలేదా

అడవులను నాటింది ఎవ్వరు - ప్రాణవాయువు పెంచిందిఎవ్వరు
వర్షాలు తెచ్చింది ఎవ్వరు - కీటకాలను అరికట్టింది ఎవ్వరు
పశుపక్షాదుల్లారా - పుడమి తల్లి తొలి బిడ్డల్లారా
అలుపెరగని జీవుల్లారా - నిస్వార్థ పువ్వుల్లారా
కలసి బ్రతుకుదాం - కలకాలం ప్రకృతి ఒడిలో
ఒకరి కొకరు అండగా - మనసునిండా ప్రేమగా

## కష్టాన్ని ఇష్టంగా

- జినుకుల సదానందం
హాలర్ ఆపరేటర్, పి.వి.కె-5, కొత్తగూడెం

పల్లవి॥ కష్టాన్ని ఇష్టంగ కొలువును చేసేటి ఓయన్న సింగరేణన్నా॥
వచ్చేటి జీతాన్ని మిగిలేటి మార్గాన్ని చూడన్నా॥

చరణం॥ ఆదా అంటు చెయ్యకుంటే బతుకంత చీకటి — కష్టాన్ని॥
కూడ బెట్టకుండ ఉంటే కాలమంత కుంపటి
దుబార ఖర్చులంటే దూగలేము అనుకోర ఓయన్నా॥
అడ్డగోలు ఖర్చులంటే అప్పులతో తిప్పలేర మాయన్నా॥ — కష్టాన్ని॥

చరణం॥ వృథాగా పోయేటి పంపునీళ్ళ చూడరా
పంపు కట్టలేక పోతే నీళ్ళు ఆగకుండురా
ఇంటిలోన వెలిగేటి బుగ్గల గమనించరా
మలుపకుండ వేసిపెడితే కరెంటెంత కాలురా
కూడబెట్టె తత్వాన్ని నువ్వు కూడ పెంచకుంటే ఓయన్నా॥
రెక్కలన్నీ ముక్కలైన మిగిలేది గుండు సున్నా మాయన్నా॥ — కష్టాన్ని॥

చరణం॥ మనిషిలోన సాధించే తపనే ఉండాలి
అభివృద్ధిని కోరుకునే బాటే ఎంచాలి
కలలు గన్న కాపురాన్ని తీర్చి దిద్దాలి
మనశ్శాంతిగుండేటి మనుగడ వేయాలి
అందుకే చక్కనైన నిర్ణయాలు తీసుకొని ఓయన్నా॥
ఆర్థికంగా ఎదిగేటి వ్యక్తివికావాలిరా మాయన్నా॥ — కష్టాన్ని॥

## నీ సేవలు మరువ రాని వమ్మా

మబ్బుల్లనే లేసి మంచినీళ్ళను బట్టి
పిల్లా జల్లను లేపి వంటా వార్పులు చేసి
అన్నను బదిలికి పంపి కందిపోతివమ్మ చెల్లెలా
నా సింగరేణి సేవ చెల్లమ్మా — మ॥
నలుగూరు నచ్చేటి సూది దారం పట్టి
క్యాండిల్లు బైండింగు అల్లిక బిల్లిక లల్లి
విద్యాబుద్ధులనేర్పితి వమ్మా
నా సింగరేణి సేవ సెల్లమ్మా — మ॥
ఉపాధి శిక్షణలు ఊరువాడలు తిరిగి
అక్షర బిక్షను బెట్టి తివమ్మా
నాసింగరేణి సేవ సెల్లమ్మా
సింగరేణి సేవ సింగార సేవ — మ॥
బంగారు గని నీవమ్మా మాకు
దారి సూపెడి గురువు వమ్మా
నా సింగరేణి సేవ సెల్లమ్మా
వరదొచ్చిన వానొచ్చిన కర్నూలుకు నీల్లొచ్చిన
ముందు కదిలిందే నీవమ్మా
నీ సేవలు మరువ రాని వమ్మా
నాసింగరేణి సేవ సెల్లమ్మా

**-టి.నరేంద్రబాబు,** స్పెషల్ గ్రేడ్ క్లర్క్, సి.జి.యం. స్టోర్స్ ఆఫీస్, కొత్తగూడెం

## నాణ్యత దాని ప్రాముఖ్యత :

| | |
|---|---|
| పనిముట్లలో నాణ్యత | - తగ్గిస్తుంది ప్రమాదాలు! |
| పర్యవేక్షణలో నాణ్యత | - తప్పిస్తుంది ప్రమాదాలు! |
| వృత్తి శిక్షణలో నాణ్యత | - కాకుండా చూస్తుంది ప్రమాదాలు! |
| వ్యక్తిత్వంలో నాణ్యత | - లేకుండా చేస్తుంది ప్రమాదాలు! |

పనిలో నాణ్యత - ఇస్తుంది రక్షణ ! ఉత్పత్తిలో నాణ్యత- తెస్తుంది లాభం!

- సంకలనం : డి.జె.శాస్త్రి.
ఎం.వి.టి.సి., మందమర్రి

## అపురూపమైన 'సేవ'

-రాకుమార, టీచర్,
ఎస్.సి.హైస్కూల్, రామగుండం-2

మధురమైనదమ్మా
మరచిపోనిదమ్మా
అమ్మా నువ్వందించే
అపురూపమైన సేవా — "మధు"
లక్షణమౌ బ్రతుకు కొరకు అక్షరాస్యతను పెంచి
దక్షతతో పనిచేయగ రక్షణ సూత్రాలు చెప్పి
స్వయం ఉపాధి తోడ స్వశక్తిని కలిగించి
సమీప గ్రామాలనెంతో ఆదుకున్న ఔదార్యం — "మధు".
విద్యావైద్యము నొసగి వికలాంగులచేరదీసి
ఉద్యోగులహాజరుకై ఉన్నతముగ కృషిచేసి
అదుపు ఆజ్ఞలోన పొదుపు జీవనాన్ని నడిపించి
పదుగురికి మేలు చేయు ప్రజాహిత సంక్షేమం — "మధు"
మూఢనమ్మకాలు చీల్చి రోమియోలపనిపడుతూ
పచ్చదనం పరిశుభ్రత ముచ్చటగా పాటిస్తూ
మద్యపాన ఎయిడ్స్ ప్లాస్టిక్ గుట్కాలు నశింప
సాహసముగ సాగించిన వ్యతిరేక ఉద్యమం — "మధు"
శిరమెత్తిన ఆశయాలు సిరులవెలుగునందీయగ
పరులసేవలోన తనువు పరమాత్మను దర్శిస్తూ
ఒకే లక్ష్యమొకేగమ్యమొకటే మన కుటుంబమని
ఉర్వి నెల్ల చాటి చెప్పే సింగరేణి సౌశీల్యం — "మధు"

మీ కవితలు, కార్టూన్లు, జోకులు పంపించండి. అర్హమైనవి ప్రచురిస్తాం.
అడ్రస్ : ఎడిటర్, సింగరేణీయుల సమాచారం, పి.ఆర్. డిపార్ట్‌మెంట్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, సింగరేణి భవన్ రెడ్ హిల్స్, పోస్‌బాక్స్-18, హైదరాబాద్. 500004. కాంటాక్ట్ సెల్ : 9491140128.

# సింగరేణి అంతటా స్విమ్మింగ్ పూల్స్



**సింగరేణి కాలరీస్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకోసం సంస్థ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా సంస్థలోని క్రీడాకారులను ప్రోత్సహించడానికై అన్ని ఏరియాలలోనూ క్రీడా మైదానాలను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఆరోగ్యవంతమైన జీవనాన్ని కొనసాగించేందుకు తోడ్పడే 'స్విమ్మింగ్'ను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో కంపెనీ అన్ని ఏరియాల్లో 17 స్విమ్మింగ్ పూల్స్ ఏర్పాటు చేసింది. ఒక్కో స్విమ్మింగ్ పూల్‌కు సంస్థ దాదాపు 35 లక్షలరూపాయలు ఖర్చు చేసింది. వీటిని పెద్దలు, పిల్లలు, మహిళలు విస్తృతంగా వినియోగిస్తున్నారు.**

సింగరేణి అంతటా స్విమ్మింగ్‌పూల్స్‌ను ఏర్పాటు చేయడమే కాదు, స్విమ్మింగ్ నేర్చుకునేందుకు వచ్చే వారికి సరైన రీతిలో ఈతను నేర్పడానికి ప్రతి చోటా స్విమ్మింగ్ కోచ్‌లను కూడ కంపెనీ నియమించడం జరిగింది. ఆడవారికోసం ప్రత్యేకంగా మహిళా స్విమ్మింగ్ కోచ్‌లను కూడా నియమించింది. కంపెనీ వ్యాప్తంగా వేసవిలో ప్రతిరోజు దాదాపు 2300 మందికి పైగా స్విమ్మింగ్ పూల్స్‌ను ఉపయోగించుకుంటున్నారు. కార్మికులు తమ ఆరోగ్య రక్షణ కోసం స్విమ్మింగ్ ను ఒక వ్యాయామంగా వినియోగిస్తున్నారు.

## చక్కని ఆరోగ్యానికి స్విమ్మింగ్

స్విమ్మింగ్ చక్కని ఆరోగ్యకరమైన వ్యాయామం. శ్వాస, రక్తప్రసారాలకు సంబందించిన వ్యాయామాలలో స్విమ్మింగ్ ఉత్తమమైనది. హృదయ రక్తనాళాలు ప్రమాదానికి గురి కాకుండా స్విమ్మింగ్ కాపాడుతుంది. వాకింగ్, జాగింగ్ కంటే స్విమ్మింగ్ ఎంతో ఉత్తమమైన వ్యాయామం అంటారు నిపుణులు. కండరాలు, ఎముకలపైన ఏర్పడే వత్తిడులనివారణకు స్విమ్మింగ్‌కు మించిన వ్యాయామం లేదు. నీటిలో ఉన్నప్పుడు శరీరానికి ఉపశమనం లభిస్తుంది. ఈదుతున్నప్పుడు శరీరంలో రక్త ప్రసరణతో పాటు ప్రాణవాయువు లభ్యత శాతం బాగా పెరుగుతుంది.శరీర బరువు తగ్గించుకోదలచిన వారికి స్విమ్మింగ్ చక్కని ప్రయోజనకారి. స్విమ్మింగ్ చేయబోయేముందు ఓ పదినిమిషాల పాటు శరీరాన్ని సంసిద్ధపరిచే వ్యాయామం (వార్మ్‌అప్) చేయాలి. అలాగే పూల్ నుంచి బయటకు వచ్చినప్పుడు శరీరంలోని వేడిమిని తగ్గించి చల్లబరచేందుకు ఉవయోగవడే వ్యాయావం చేయాల్సిఉంటుంది.తగు మోతాదులో క్రమం తప్పకుండా స్విమ్మింగ్ చేసేవారికి సహనశక్తి పెరుగుతుంది. కాళ్ళు చేతులు, నడుము మరియు వీపు కండరాలు శక్తివంతమవుతాయి. ఈత సుఖనిద్రను ప్రసాదిస్తుంది. నడుము నొప్పితో బాధపడే కొందరు కార్మికులు రోజూ ఈత కొట్టడం వలన తమ బాధలు తగ్గిపోయాయని అంటున్నారు.

- కె.వి.రమణ పి.ఆర్.ఎ



## సింగరేణి వ్యాప్తంగా 17 స్విమ్మింగ్‌పూల్స్



"ఉద్యోగులు, వారి కేటుంబ సభ్యులసంక్షమం కోసం సింగరేణి సంస్థ ఎప్పుడూ ప్రాధాన్యతనిస్తూనే ఉంది. అందులో భాగంగానే ఎంతో ఖర్చుతో కూడుకున్నప్పటికీ ఎక్కడాలేని విధంగా సింగరేణి సంస్థ తనకున్న అన్ని ఏరియాల్లో 17 స్విమ్మింగ్‌పూల్స్ నిర్మించి నిర్వహిస్తోంది. పెద్దనగరాలు పట్టణాలలో ఎంతో ఖర్చుతో లభించే ఈ సౌకర్యం కార్మిక కాలనీల్లో అందుబాటులోకి రావడం పై అంతా హర్షం ప్రకటిస్తున్నారు."

- శ్రీ ఇ.వి.పురుషోత్తం, జనరల్ మేనేజర్ (పర్సనల్)

## స్విమ్మింగ్ నేర్చు కుంటే ప్రాణాలు కాపాడవచ్చు



"మన రాష్ట్రంలో నీటి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. స్విమ్మింగ్ నేర్చుకోవడమనేది ఆరోగ్యానికి ఎంతో మేలు చేయడమే కాక నీటి ప్రమాదాల్లో ప్రాణాలు కాపాడుకునేందుకు, ఇతరులప్రాణాలు కాపాడడానికి కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. కోల్ బెల్ట్ ప్రాంతంలోని విద్యార్థులందరికి స్విమ్మింగ్ లో తర్ఫీదు ఇవ్వడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. నీటి ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకై కంపెనీ వ్యాప్తంగా ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహిస్తున్నాం."

- శ్రీ జె. రాజకొమరయ్య, క్రీడాధికారి

## ఇక్కడ నేర్చుకున్నవారు ఎన్నో పతకాలు సంపాదించారు




"సింగరేణి స్విమ్మింగ్ పూల్స్‌లో స్విమ్మింగ్ నేర్చుకున్న ఎంతో మంది రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయి ఈత పోటీల్లో రాణిస్తూ ఎన్నో పతకాలు సంపాదించారు. వారిలో కొంతమంది స్విమ్మింగ్ లో డిప్లమో చేసి స్పోర్ట్స్ కోటాలో రైల్వేలో, స్పోర్ట్స్ అథారిటీలో ఉద్యోగాలు కూడా పొందారు. మొదట్లో ఈ అవకాశం వినియోగించుకొవడానికి ఉద్యోగస్తులు వారి పిల్లలు కొంత సంశయంలో ఉండే వారు. స్విమ్మింగ్‌పూల్స్ అనేవి చాలా ఖరీదైన వ్యాయామంగా అనుకొనేవారు కాని సింగరేణి కోట్లరూపాయల ఖర్చుతో కార్మికులకు ఉచితంగా ఈ సౌకర్యం అందించడం పై వారంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకి స్విమ్మింగ్ నేర్చుకొనేవారి సంఖ్య పెరుగుతోంది".

- శ్రీ జి.హనుమంత రాజు, కోచ్, కొత్తగూడెం



నా వయస్సు 55 సంవత్సరాలు. నేను గత మూడేళ్ళుగా స్విమ్మింగ్ చేస్తున్నాను. నాకు గతంలో స్విమ్మింగ్ తెలియదు. నేను రోవర్ స్కౌట్ గా కూడా ఉన్నాను. ఇతరులకు సహాయం చేయడంలో స్విమ్మింగ్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రస్తుతం నేను 40-50 లెన్త్‌లు స్విమ్మింగ్ చేయగలుగుతున్నాను. బి.పి కంట్రోల్లో ఉంది, విధి నిర్వహణలో కూడ చాలా హుషారుగా ఉండ గలుగుతున్నాను.

- **శ్రీ కె.వి.ప్రసాద్,** మౌల్టర్,
సెంట్రల్ వర్క్‌షాప్, కొత్తగూడెం



మేము సింగరేణి ఉద్యోగులం కాకపోయినప్పటికి, మాకు కూడా స్విమ్మింగ్ పూల్స్‌లో అవకాశం ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. స్విమ్మింగ్ అనేది చాలా ఖరీదైన హాబీ, అయినా సింగరేణివారు నామమాత్రపు ఫీజుతో మాకు అవకాశం ఇస్తున్నారు. సమాజహిత కార్యక్రమాలనిర్వహణలో సింగరేణి టాప్. సింగరేణి సంస్థకు కృతజ్ఞతలు.

- **శ్రీ నరసింహం,**
బిజినెస్‌మెన్, కొత్తగూడెం



స్విమ్మింగ్ పూల్స్‌లో మహిళలు, యువతులు, చిన్న పిల్లలు కూడా ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈత నేర్పడానికి లేడీస్‌కి వేరే టైమింగ్స్‌ని కేటాయించాం. మహిళలు కూడా వివిధ రకాల ఈతలు నేర్చుకుంటున్నారు. కొన్ని ఈవెంట్స్‌లో పురుషులటైమింగ్‌తో సమానంగా రాణిస్తున్నారు. సంతోషకరమైన విషయం ఏమిటంటే క్రమక్రమంగా స్విమ్మింగ్‌పూల్స్‌కి వచ్చే మహిళల సంఖ్య పెరుగుతోంది.

- **సంధ్యారాణి,** స్విమ్మింగ్ కోచ్

# సింగరేణి వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం











భూపాలపల్లిలో నిర్వహించిన సెంట్రల్ ఫంక్షన్‌తో పాటు సింగరేణిలోని అన్ని ఏరియాల్లోను, అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు ఉత్సాహపూరితంగా నిర్వహించారు. భూపాలపల్లి సెంట్రల్ ఫంక్షన్‌లో వివిధ ఏరియాల సేవా కార్యక్రమాల ఫోటో ఎగ్జిబిషన్, స్టాల్స్, పట్టణంలో నిర్వహించిన భారీ మహిళా చైతన్య ప్రదర్శన ఆకర్షణగా నిలిచాయి. సేవా అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా దత్తాత్రేయులు ముఖ్యాతిథిగా హాజరై సింగరేణి సంస్థ మహిళాభ్యున్నతికి అందిస్తున్న సహకారంతో మహిళలు ఇంకా అభివృద్ధిలోకి రావాలని పిలుపునిచ్చారు. భూపాలపల్లి సేవా అధ్యక్షురాలు శ్రీమతి శ్రీదేవి, జి.ఎమ్. శ్రీ నాగభూషణ రెడ్డి సారథ్యంలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అలాగే అన్ని ఏరియాల్లోనూ ఏరియా సేవా అధ్యక్షురాళ్ళ చొరవతో, యాజమాన్యం వారితోడ్పాటుతో క్రీడా, సాంస్కృతిక పోటీలు ఆనందోత్సాహాల మధ్య అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. కొత్తగూడెం కార్పోరేటు పరిధిలో జరిగిన ముగింపు వేడుకలకు ముఖ్యాతిథిగా జి.ఎం.పర్సనల్ శ్రీ ఇ.వి. పురుషోత్తం హాజరై సింగరేణి మహిళలు అన్ని విధాల చైతన్యవంతులు కావాలనీ, తద్వారా తమ కుటుంబాలనే కాక సంస్థను కూడా పురోగమన మార్గాన నడిపించాలని పిలుపునిచ్చారు.



















# దేశ విద్యుత్ అవసరాలకు మరో 70 ఏళ్ళకు సరిపడా బొగ్గు నిల్వలున్నాయి



దేశవిద్యుత్ ఉత్పాదనలో, 55 శాతం బొగ్గు ఆధారిత థర్మల్ కేంద్రాలనుండే లభిస్తోందనీ, ఈ పరిస్థితి మరో 15 ఏళ్ళ వరకూ కొనసాగుతుందని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి శ్రీప్రకాశ్ జైశ్వాల్ అభిప్రాయ పడ్డారు. ఒక పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన దేశ విద్యుత్ అవసరాలు తీర్చడానికి మరో 70 ఏళ్ళకు సరిపడా బొగ్గు నిల్వలు దేశంలో ఉన్నాయన్నారు. కోలిండియా మొత్తం బొగ్గు నిల్వల్లో 90 శాతం ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గడ్ రాష్ట్రాల్లో ఉన్నాయనీ, స్థానిక పరిస్థితుల వలన అక్కడి గనులకు పర్యావరణ అనుమతులు రావడంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అయినా వీటిని అధికమించి 12 వ ప్రణాళికా కాలంలో దేశ అవసరాలకు తగిన బొగ్గును ఉత్పత్తి చేయగలమన్న విశ్వాసం తమకుందన్నారు.

## కోలిండియాలో 145 కొత్తగనులకు సన్నాహాలు



జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారి అంచానాల ప్రకారం దేశంలో 2,85,862 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు 1200 మీటర్ల లోతులో ఉన్నాయని ఈ నిల్వలను ప్రస్తుత పద్ధతుల్లో తీస్తూ పోతే మరో 100 ఏళ్ళు పడుతుందని కేంద్ర బొగ్గుశాఖామంత్రి పి.పి.పటేల్ ఒక పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అభిప్రాయ పడ్డారు. 11వ ప్రణాళికాకాలంలో చేపట్టడానికి కోలిండియా 145 కొత్త ప్రాజెక్టులను గుర్తించిందనీ వీటిలో 80 ప్రాజెక్టులకు అనుమతులు లభించి అమలు దశలో ఉన్నాయని అన్నారు. "80 ప్రాజెక్టుల్లో 42 ప్రాజెక్టులు ఉత్పత్తి తీసే దశకు వచ్చాయి. మిగిలిన 38గనులు 12 వ పంచవర్ష ప్రణాళికాకాలంలో అతర్వాత బొగ్గు ఉత్పత్తి తీయనున్నాయి." అని ఆయన పేర్కొన్నారు.

## బొగ్గు దిగుమతులకోసం వైజాగ్ పోర్టు ఆధునికీకరణ

రానున్న కాలంలో బొగ్గు దిగుమతులకు అనుగుణంగా వైజాగ్ పోర్టును ఆధునీకరిస్తున్నారు. 2010-11 లో ఈ పోర్టు నుంచి కేవలం 10.88 మిలియన్ టన్నులబొగ్గు మాత్రమే రవాణా చేయబడింది. బొగ్గు దిగుమతులు విపరీతంగా పెరగనున్న నేపథ్యంలో 3 ఆధునిక మెకనైజ్డ్ అన్‌లోడింగ్ బెర్త్‌లకోసం ప్రైవేటు పబ్లిక్ పార్టనర్ షిప్పు, బి.టి, డి.బి.ఎఫ్.ఓ.టి పద్ధతులో ఏర్పాటు చేయనున్నాయి. 2013-14 నాటికి ఇవి పూర్తిస్థాయిలోకి అందుబాటులోకి వస్తాయనీ, దీంతో ఏటా 24 మిలియన్ టన్నులబొగ్గును దిగుమతి చేసి రవాణా చేసే అవకాశం ఏర్పడుతుందని విశాఖపట్నం పోర్టు చైర్మన్ అన్నారు.

- కోల్ ఇన్‌సైట్

# 2011-12 లో ఏఏ సంస్థలు ఎంతెంత బొగ్గు ఉత్పత్తి చేసాయి ?

2011-12 లో మన దేశవ్యాప్తంగా 539.79 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయ్యింది. దీనిలో పబ్లిక్ సెక్టార్ కంపెనీలనుంచి 489.11 మిలియన్ టన్నులు ఉత్పత్తి కాగా ప్రవేట్ సెక్టార్‌నుంచి 43.60 మి.టన్నులు, మేఘాలయా నుంచి 6.9 మి.టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని కోల్ ఇండియా లిమిటెడ్ (సి.ఐ.ఎల్) 435.84 మి.టన్నులు ఉత్పత్తి చేయగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంస్థ సింగరేణి 52.21 మి.టన్నులు ఉత్పత్తి చేసింది.

ఉత్పత్తి చేసిన బొగ్గు పరిమాణాన్ని పరిగణలోకి తీసుకొంటే దేశంలో అత్యధిక బొగ్గును ఉత్పత్తి చేసిన సంస్థగా సౌత్ఈస్ట్రన్ కోల్ ఫీల్డ్స్ 133.83 మి.టన్నులతోప్రథమ స్థానంలో నిలిచింది. కాగా 103.11 మి.టన్నుల ఉత్పత్తితో మహానది కోల్ ఫీల్డ్స్ ద్వితీయ స్థానంలో, 66.40 మి.టన్నులతో నార్తరన్ కోల్ ఫీల్డ్స్ తృతీయ స్థానంలో ఉన్నాయి. సింగరేణి కాలరీస్ కంపెనీ ఈ ఏడాది 52.21మి.టన్నుల బొగ్గును ఉత్తత్తి చేసి 4వ స్థానంలో నిలిచింది. తరువాతి స్థానాల్లో, మిగిలిన కోలిండియా సబ్సిడరీలు- సి.సి.ఎల్. (5వస్థానం), డబ్ల్యు సి.ఎల్.(6), ఇ.సి.ఎల్. (7), బి.సి.సి.ఎల్. (8), ఎన్.ఇ.సి.(9)లో ఉన్నాయి.

| క్ర.సం. | కంపెనీ పేరు | 2011-12 సాధించిన ఉత్పత్తి | ఉత్పత్తి రీత్యా లభించిన స్థానం |
|---|---|---|---|
| 1 | SECL | 113.83 | 1 |
| 2 | MCL | 103.11 | 2 |
| 3 | NCL | 66.40 | 3 |
| 4 | **SCCL** | 52.21 | 4 |
| 5 | CCL | 48.00 | 5 |
| 6 | WCL | 43.11 | 6 |
| 7 | ECL | 30.55 | 7 |
| 8 | BCCL | 30.20 | 8 |
| 9 | NEC | 0.60 | 9 |

| | | |
|---|---|---|
| కోలిండియా ఉత్పత్తి మొత్తం | (మి.టలలో) | 435.84 |
| పబ్లిక్ సెక్టార్ ఉత్పత్తి మొత్తం | (మి.టలలో) | 489.11 |
| ప్రైవేట్ సెక్టార్ ఉత్పత్తి మొత్తం | (మి.టలలో) | 43.60 |
| భారతదేశపు మొత్తం ఉత్పత్తి | (మి.టలలో) | 539.79 |

# 'సింగరేణి న్యూస్'ను వీక్షించిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ



మన ' సింగరేణి న్యూస్' పత్రికలను ప్రముఖులెందరో చదివినట్లు నాటి పత్రికల్లో ఫోటోలతో సహా ప్రచురించారు. పక్కచిత్రంలో మన జాతీయోధ్యమ నాయకుడు, దేశ తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మన పత్రికను ఆశక్తిగా తిలకిస్తున్న దృశ్యాన్ని చూడవచ్చు. అలాగే నాటి మన రాష్ట్ర ముఖ్యమంత్రి డి.సంజీవయ్య కూడా ఆశక్తిగా చదువుతున్న దృశ్యాన్ని తిలకించవచ్చు. పై ఫోటోలను సింగరేణి గాసిప్ 1961 జూలై సంచికలో బ్యాక్ ఇన్‌సైడ్ కవర్‌పేజీ లో ప్రచురించారు.



# 50 ఏళ్ళ నాటి రామగుండం ఏరియా దృశ్యాలు

రామగుండం ఏరియా పుట్టిన కొద్దిరోజులకు సింగరేణి న్యూస్ పత్రిక ప్రతినిధి అక్కడ పర్యటించి ఫోటోలతో కూడిన నాలుగు పేజీల ప్రత్యేక వార్తను 1961 సంచికలో ప్రచురించారు. ఈ వార్తాకథనం రామగుండంఏరియా తొలినాళ్ళను కళ్ళకు కడుతుంది. ఆ కథనం ప్రకారం.....1959 వ సంవత్సరంలో రామగుండం ఏరియాకు అంకురార్పణ జరిగింది. తొలిగనిని జనగామ అనే గ్రామానికి పక్కన ప్రారంభించారు. రామగుండం రైల్వే స్టేషన్‌కి ఈ ప్రాంతం సుమారు 7 మైళ్ళ దూరంలో ఉంది. నాడు రామగుండం ఏరియా (అనగా ప్రస్తుత గోదావరిఖనికి) చేరాలంటే అధికారులు, కార్మికులు ఎడ్ల బండ్లపై వెళ్ళాల్సివచ్చేది. కనుక సింగరేణి సంస్థ రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ నుంచి 6 మైళ్ళ దూరంలో గల జనగామ గనుల ప్రాంతానికి తారు రోడ్డును నిర్మించింది. నిర్మాణంలో ఉన్న రోడ్లు, వంతెనలు, నాటి గోదావరి ఖని ప్రాంత విశేషాలను ఆవార్తా కథనంలోని ఫోటోలతో పాతజ్ఞాపకాలుగా మీకుసమర్పిస్తున్నాం.





ప్రస్తుత జిడికె-1 ఇంక్లైన్ నడుస్తున్న ప్రాంతంలో ఒక నాడు గల జనగామ గ్రామం ఇదే. సింగరేణి పత్రిక కోసం ఆ గ్రామస్తులంతా ఒకచోట చేరి ఇచ్చిన ఫోటోను పైన చూడవచ్చు.







1. రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ నుంచి గోదావరిఖని వరకు సింగరేణి సంస్థ నాడు వేసిన తారు రోడ్డుపై 3 పెద్ద వంతెనలు, 23 కల్వర్టులు నిర్మించింది. వాటిలో నిర్మాణం దాదాపుగా పూర్తైన ఒక వంతెన పైచిత్రంలో చూడవచ్చు.
2. నాటి రామగుండం కార్మికులు వారాంతంలో నిర్వహించే భారీ సంతలోనే నిత్యావసర వస్తువుల్ని కొనుగోలు చేసేవారు. అటువంటి సంత నిర్వహణ నేటికీ రామగుండంలో కొనసాగుతూనే ఉంది.
3. రామగుండం ఏరియాలోనాడు కొత్తగా నిర్మిస్తున్న క్వార్టర్లు ఇవి.(కాంట్రాక్టర్లు నాటి అన్ని రకాల నిర్మిణాలకు పాలమూరు పనివాళ్ళను వినియోగించేవారని, ఒక మహిళా కార్మికురాలి ఫోటోతో సహా రచయిత తన వ్యాసంలో పేర్కొన్నారు.



# భూపాలపల్లిలో ఘనంగా జరిగిన 46వ వార్షిక రక్షణబహుమతీ ప్రధానోత్సవం





46వ వార్షిక రక్షణవారోత్సవాల ముగింపు సభాకార్యక్రమం భూపాల పల్లిలో ఏప్రియల్ 11వ తేదీన ఘనంగా నిర్వహించారు. దీని కోసం ఏరియా జి.ఎం.శ్రీ నాగభూషణ్‌రెడ్డి సారథ్యంలో అంబేద్కర్ స్టేడియంలో భారీ ఏర్పాట్లు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డివై.డి.జి.ఎం.ఎస్ శ్రీ ఎస్.ఐ. హుస్సేన్ మాట్లాడుతూ రక్షణ పై సింగరేణి తీసుకొంటున్న చర్యలను ప్రశంసించారు. ఉద్యోగులు మరింత అప్రమత్తంగా పనిచేసి ప్రమాద రహిత సింగరేణిని రూపొందించాలని కోరారు. ఛైర్మన్ అండ్ ఎం డి. శ్రీ నర్సింగ్ రావు ప్రసంగిస్తూ మానవ తప్పిదాల వలన ప్రమాదాలు జరగకుండా అందరు శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు శ్రీ జె.వి.దత్తాత్రేయులు, శ్రీ ఎస్.వివేకానంద్, శ్రీ బి.రమేష్‌కుమార్, శ్రీ టి.విజయ్‌కుమార్, శ్రీ విశ్వనాథరాజు, డి.ఎం.ఎస్‌లు శ్రీ రంగనాథీశ్వర్, శ్రీకృష్ణమూర్తి, గుర్తింపు కార్మికసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి.సీతారామయ్య పాల్గొని ప్రసంగించారు. సి.జి.ఎం.సేఫ్టీ శ్రీ సుగుణాకర్ రెడ్డి వార్షిక నివేదికను సమర్పించారు. ఈసారి యూజీమైన్సును 5 గ్రూపులుగా, ఓసీ మైన్సును రెండు గ్రూపులుగా చేసి ప్రతీ గ్రూపులో ప్రథమ, ద్వితీయ బహుమతులు ఇచ్చారు. కొత్తగా ప్రవేశ పెట్టిన శాండ్ స్టోయింగ్ అవార్డును ఎస్.ఆర్.పి 3, 3ఎ గని గెల్చుకొంది. యుజీ గ్రూపు 1లో జి.డి.కె 10 ఇంక్లైను, ఓసీ గ్రూపు-1లో మేడిపల్లి ఓసీ (రామగుండం-1) ప్రథమ బహుమతులు పొందాయి. అన్ని ఏరియాల నుండి ఎంపిక చేయబడిన ప్రమాదాలు ఎరుగని 10 మంది ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.





**సి.ఎం.ఒ.ఎ.ఐ., గోల్డ్ మెడల్స్ ప్రధానం:** శ్రీరాంపూర్‌లోని సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల మొదటి బ్యాచ్ లో అత్యధిక మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు సి.ఎం.ఒ.ఎ.ఐ ప్రోత్సాహకరంగా ప్రకటించిన బంగారు పతకాలను మన ఛైర్మన్ ద్వారా అందజేసి వారిని సన్మానించారు. ఈవిధంగా ఇకపై ప్రతీ ఏటా బంగారు పతకాలు ఇవ్వనున్నట్లు అధ్యక్షులు శ్రీ ఎం.ఎస్. వెంకట్రామయ్య తెలిపారు.







## శ్రీ ఎస్. నర్సింగ్‌రావు గారికి ఆత్మీయతా పూర్వక వీడ్కోలు







దాదాపు 6 సంవత్సరాలుగా సింగరేణి సంస్థకు ఛైర్మన్ అండ్ ఎం.డి.గా పనిచేసిన శ్రీ ఎస్. నర్సింగ్‌రావు ఐ.ఎ.ఎస్. కోలిండియాకు సి.ఎం.డిగా నియుక్తులైనారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలో సి.ఎం.ఓ.ఎ.ఐ ఆధ్వర్యంలో ఆయనకు ఘన సన్మానంతో వీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో గుర్తింపు, ప్రాతినిధ్య కార్మికసంఘాల నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. శ్రీ నర్సింగ్‌రావు మన సంస్థను ప్రగతి బాటలో నడిపి ఉన్నతస్థాయికి తెచ్చారనీ, ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుతో పాటు కార్మిక సంక్షేమం, సింగరేణి సమీప గ్రామాలకు సేవలందించడంలో ప్రత్యేక చొరవ చూపారని నాయకులు, అధికారులు ఉద్యోగులు ప్రశంసించారు. సింగరేణిసంస్థను ఇలాగే ముందుకు తీసుకెళ్లాలని శ్రీనర్సింగ్‌రావు తన సందేశంలో పేర్కొన్నారు.

## భూపాలపల్లి ఏరియాలో 1000 కొత్త క్వార్టర్ల నిర్మాణానికి శంకుస్థాపన

భూపాలపల్లి ఏరియాలో ఉద్యోగుల గృహవసతి సౌకర్యం మెరుగుదలకు యాజమాన్యం 1000 కొత్త క్వార్టర్ల నిర్మాణానికి పూనుకుంది. ఏప్రిల్ 12న ఛైర్మన్ & ఎం.డి. శ్రీ ఎస్.నర్సింగ్‌రావు భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. 'ఓన్ యువర్ హౌస్ స్కీం' కింద భూపాలపల్లి ఉద్యోగులకు గతంలో కేటాయించిన స్థలానికి ప్రక్కనే ఈ కొత్తక్వార్టర్ల నిర్మాణం జరగనుంది. కనుక ఈప్రాంతం మొత్తం అనతికాలంలోనే పెద్ద టౌన్‌షిప్‌గా మారే అవకాశం ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎం.పి. శ్రీ రాజయ్య, భూపాలపల్లి ఎం.ఎల్.ఎ., శ్రీ గండ్రవెంకటరమణారెడ్డి, మన డైరెక్టర్లు శ్రీ జె.వి.దత్తాత్రేయులు, శ్రీ ఎస్. వివేకానంద్, శ్రీ బి.రమేష్‌కుమార్, శ్రీ టి.విజయ్‌కుమార్, శ్రీ విశ్వనాథరాజు, గుర్తింపు కార్మికసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి.సీతారామయ్య, నాయకులు శ్రీబి.వెంకట్రావు, ఏరియా జి.ఎం. శ్రీ నాగభూషణ రెడ్డి, ఎ.జి.యం.(పి) శ్రీ కె.బి.ఎస్.సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## మేడిపల్లి ఓ.సి.పి.లో 'ప్రి - వెయ్‌బిన్ ట్రక్‌లోడింగ్ సిస్టమ్' ప్రారంభం




రామగుండం -1 ఏరియాలోని మేడిపల్లి ఓ.సి.పి.లో రూ.7.42 కోట్ల ఖర్చుతో నిర్మితమైన 'ప్రి - వెయ్‌బిన్ ట్రక్ లోడింగ్ సిస్టమ్‌ను' డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ జె.వి.దత్తాత్రేయులు డిసెంబర్ 16న ప్రారంభించారు. కొత్తగా నిర్మించిన ఈ 120 టన్నుల కెపాసిటి బంకర్ - సమయం వృధా కాకుండా, గంటకు 500 టన్నుల లోడింగు రేటుతో లారీలలోనికి బొగ్గు నింపగల సామర్థ్యము గల్గి ఉంది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఇ&యం శ్రీ విశ్వనాథరాజు, జి.యం. శ్రీ కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతంగా జరిగిన ఇంటర్ ఏరియా రెస్క్యూ పోటీలు



జనవరి 11వ తేదీన రామగుండం రెస్క్యూస్టేషన్‌లో ఇంటర్ ఏరియా రెస్క్యూ పోటీలు నిర్వహించారు. డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్‌మైన్స్ సేఫ్టీ శ్రీ ఎస్.ఐ.హుస్సేన్ ముఖ్యాతిధిగా పాల్గొన్నారు. పోటీలను డైరెక్టర్ పి అండ్ పి.శ్రీ బి.రమేష్ కుమార్, డి.ఎం.ఎస్. రంగనాధీశ్వర్ ప్రారంభించారు. బహుమతి ప్రధానోత్సవంలో ఇంకా డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీ జె.వి. దత్తాత్రేయులు, డైరెక్టర్ ఫైనాన్స్ శ్రీ ఎస్.వివేకానంద్, డైరెక్టర్ ఇ అండ్ ఎం. శ్రీ విశ్వనాథరాజు, డి.ఎం.ఎస్. కృష్ణమూర్తి, సి.జి.యం. సేఫ్టీ శ్రీ సుగుణాకర్‌రెడ్డి, గుర్తింపుకార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ వై.గట్టయ్య, జి.ఎం.ఆర్.జి-2, శ్రీ ఆంథోనీరాజా తదితరులు పాల్గొన్నారు.



## వారసత్వ ఉద్యోగాల అభ్యర్థులకు అవగాహన సదస్సు



డిసెంబర్ 7వ తేదీన రామగుండం -1 ఏరియా కమ్యూనిటీ హాలులో నిర్వహించబడిన ఫాస్ట్ ట్రాక్ అపాయింట్‌మెంటు సదస్సు లో డైరెక్టర్ (పా) శ్రీ టి. విజయ కుమార్, ఐ.ఎ.ఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జనరల్ మేనేజరు (పర్సనల్) శ్రీ ఇ.వి. పురుషోత్తం, చీఫ్ (ఐ.ఆర్ & వెల్ఫేర్) శ్రీ జి.శ్రీధర్ రెడ్డి అతిథులుగా పాల్గొన్నారు. రాబోవు కాలంలో చేపట్టే మిషన్ మైనింగ్‌కు ఎక్కువ శాతం టెక్నికల్ స్టాఫ్ అవసరమవుతారు కనుక డిపెండెంట్‌లు తమ విద్యార్హతలను తగిన విధంగా మెరుగు పరచుకోవాలని డైరెక్టర్ (పా) శ్రీ టి. విజయ కుమార్, అభ్యర్థులకు సూచించారు.



Design & Printing @ Sree Krishna Prasad Graphics Pvt.Ltd., 9440155212